# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

16.11.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 143 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి

# పేలుడు

### మొత్తం 9మంది మృత్యువాత

పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం

ఫరీదాబాద్‌లో సీజ్ చేసిన పేలుడు పదార్థాలు అనూహ్య రీతిలో కశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్ లో పేలాయి. శ్రీనగర్ శివారులో ఉన్న నౌగామ్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు భారీ పేలుడు ఘటన జరిగింది. దీంట్లో పోలీసులతో పాటు ఫోరెన్సిక్ నిపుణులు బలయ్యారు. 9 మంది మృతిచెందగా, 27 మంది గాయపడ్డారు. అయితే వైట్‌కాలర్ ఉగ్రవాదానికి పాల్పడుతున్న వైద్య బృందానికి చెందిన ఫరీదాబాద్‌లోని ఓ ఇంటి నుంచి కొన్ని రోజుల క్రితం జమ్మూకశ్మీర్ పోలీసులు సుమారు 360 కేజీల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

04



## ఉగ్రకుట్ర కాదు..

# ప్రమాదమే

వివరాలు 4వ పేజీలో

- గందరగోళనం కోసమే పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ప్రకటన
- జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి
- ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ






# రెచ్చిపోయిన అమ్మాయిలు

## యువకుడిని కిడ్నాప్ చేసి గ్యాంగ్ రేప్

### పంజాబ్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి

03

టీనేజ్ అబ్బాయిని.. నలుగురు అమ్మాయిలు అత్యాచారం చేసిన ఘటన పంజాబ్‌లోని జలంధర్‌లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన దేశంలో సంచలనంగా మారింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రిపూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొద్దలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు.

## కూరగాయల సాగుకు ప్రోత్సహం

- రైతులపై 9,600 నేరుగా సబ్సిడీ
- ప్రభుత్వం కీలక అడుగులు!

02



# కీప్ ఇట్ అప్

- సీఎం, నవీన్‌కు రాహుల్ అభినందన
- జూబ్లీహిల్స్ గెలుపుపై శుభాకాంక్షలు
- రాహుల్‌ను కలిసిన రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు. మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా సీఎం రేవంత్ రెడ్డి బృందం కలిసింది.



## ప్రపంచవ్యాప్తంగా బీహార్ నేడు ప్రసిద్ధి

- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ


..2లో



## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- లొంగిపోయిన కీలక నేత ఆజాద్
- ఆయనపై 20 లక్షల రివార్డు

.. వివరాలు 2లో



## అనుమతి ఉందనుకొని ప్రచారం చేశా

- సిట్ విచారణలో సినీ నటుడు రానా దగ్గుబాటి

.. వివరాలు 2లో




## హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

.. 2లో

# దేశ 'ఏరో ఇంజిన్ రాజధాని'గా తెలంగాణ

- 2030 నాటికి తీర్చిదిద్దేలా కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్
- 'ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు

02




## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

- బీఆర్‌ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

03



జూబ్లీహిల్స్‌లో తమ కార్యకర్తపై జరిగిన దాడిని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఖండించారు. రహమత్‌నగర్‌లో తమ పార్టీ కార్యకర్త రాకేశ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు.



## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

03

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్.. • సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

**హైదరాబాద్, నవంబర్ 14:** తెలంగాణ హైకోర్టు వెబ్?సైట్?ను సైబర్? నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్?పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు? ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి

బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ



**హైదరాబాద్, నవంబర్ 14:** హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. శనివారం సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి వివరాలకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉ న్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

లొంగిపోయిన కీలక నేత ఆజాద్

**హైదరాబాద్, నవంబర్ 15:** మావోయిస్టు పార్టీకి తెలంగాణలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శి ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది కేడర్ కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు సమాచారం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టులకు ఓ పిలుపునిచ్చారు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పౌర సమాజంలో కలిసిపోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే ఆజాద్ లొంగుబాటు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సాంబయ్య, 1995లో అజ్ఞాతంలోకి వెళ్లారు. గతంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన తలపై ప్రభుత్వం రూ. 20 లక్షల రివార్డును ప్రకటించింది. ఆజాద్ లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

# పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉ ండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# ప్రపంచవ్యాప్తంగా బీహార్ నేడు ప్రసిద్ధి

బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు

కుల రాజకీయాలను తిరస్కరించింది

సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ



**నర్మదా, నవంబర్ 15:** వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు. గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్‌లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి-అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# కూరగాయల సాగుకు ప్రోత్సహం

కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు

రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ

రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!



**హైదరాబాద్, నవంబర్ 15:** రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ అవుతుంది. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు%-%విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.




# అమెరికాలో తెలంగాణ కనెక్ట్స్ కార్యక్రమం

రాష్ట్రానికి పెట్టుబడులు లక్ష్యంగా ముందుకు

**హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో అమెరికాలోని పలు నగరాల్లో తెలంగాణ కనెక్ట్స్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీన్ని లక్ష్యం విదేశాలలో ఉన్న పెద్ద పెట్టుబడిదారులను, అక్కడ స్థిరపడిన తెలుగు ఎన్నారైలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడమే. తెలంగాణ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెడితే ఎంత లాభం ఉంటుందో ఈ కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం అమెరికాలోని న్యూ మెక్సికో, న్యూజెర్సీ, వర్జీనియా, నార్త్ కరోలినా నగరాలలో జరుగుతుంది. నవంబర్ 21 న్యూ మెక్సికో, నవంబర్ 25న న్యూజెర్సీ, నవంబర్ 29న వర్జీనియా, డిసెంబర్ 2 నార్త్ కరోలినాలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. డిసెంబర్ 6న అట్లాంటాలో పెద్ద సదస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, జార్జియాలోని భారత కాన్సుల్ జనరల్ రమేష్ బాబు లక్ష్మణన్ హాజరుకానున్నారు. డాక్టర్ ఖాన్ తమ ప్రసంగంలో తెలంగాణలో ఉన్న పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరిస్తారు. రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక, ఆర్థిక రంగాలతో పాటైన సహకారాన్ని పెంచేందుకు ఆయన ప్రోత్సహిస్తారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యంత ప్రగతిశీల, వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం పెట్టుబడిదారులకు ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తోంది.

# దేశ 'ఏరో ఇంజిన్ రాజధాని'గా తెలంగాణ

- 2030 నాటికి తీర్చిదిద్దేలా కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్
- 'ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నవంబర్ 15:** 2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో ఇంజిన్ రాజధాని"గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం ప్రపంచంతో పోటీపడేలా దిగ్గజ పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థల భాగస్వామ్యంతో "ఏరోస్పేస్, డిఫెన్స్ ఎకోసిస్టమ్"ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. 'ఎండ్ టూ ఎండ్ ఎకోసిస్టం' కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన పునాదులే ప్రస్తుతం తెలంగాణను దేశ వ్యూహాత్మక స్ట్రాటెజిక్ డిఫెన్స్ హబ్ గా మార్చాయని వివరించారు. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్ మెంట్, ఐఎస్ బీ, ముంజాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంయుక్తాధ్వర్యంలో శనివారం గచ్చిబౌలి లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ)లో నిర్వహించిన 'ఎంపవరింగ్ ఆత్మనిర్భర్ భారత్: ఇండియాస్ ఏరోస్పేస్ %డ% డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం(కీ నోట్ అడ్రస్) చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఏఅండ్ డీ రంగంలో నమోదవుతున్న వేగవంతమైన వృద్ధిని మనకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల వల్ల గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతుందని, ఈ తరుణంలో విశ్వసనీయమైన సరఫరాదారుల కోసం ప్రపంచం ముఖ్యంగా 'భారత్' లాంటి దేశాలవైపు చూస్తోందన్నారు. గతేడాది దేశ రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రికార్డు స్థాయిలో రూ. 1.5 లక్షల కోట్ల మార్కును దాటిందన్నారు. రక్షణ రంగ ఎగుమతుల్లో 12 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఈ రంగ పురోగతికి నిదర్శనమన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్' రంగం కీలక పాత్ర పోషించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కు పైగా 'ఏఅండ్ డీ' అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు, సుమారు 1500కు పైగా ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్' ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లు కాగా 2024-25లో కేవలం మొదటి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆదిభట్లలో రూ. 425 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన 'టాటా%-%సాఫ్రాన్' ఫెసిలిటీ ఇటీవల అందుబాటులోకి వచ్చిందన్నారు. త్వరలోనే రూ.800 కోట్లతో జేఎస్ డబ్ల్యూ డిఫెన్స్ 'యూఏవీ మాన్యూఫ్యాక్చరింగ్ యూనిట్', రూ.500 కోట్లతో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ డిఫెన్స్ ఫెసిలిటీ కూడా వస్తాయన్నారు. ఈ తరహాలోనే పెట్టుబడులు పెట్టేందుకు మరికొన్ని దిగ్గజ సంస్థలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో హీరో ఎంటర్ ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ కాంత్ ముంజాల్, ఐఎస్ బీ డీన్ ప్రొఫెసర్ పి.మదన్, ప్రొఫెసర్ చందన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 16 నవంబర్ 2025 కరీంనగర్


# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,నవంబర్15:** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్విట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ (%దీ=వా%) నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

- బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్, నవంబర్ 15:** విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# రెచ్చిపోయిన అమ్మాయిలు

**యువకుడిని కిడ్నాప్ చేసి గ్యాంగ్ రేప్ ■ పంజాబ్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి**




జలంధర్, నవంబర్ 15: దేశంలో అమ్మాయిల భద్రతకే కాదు.. ఇక మీదట అబ్బాయిల భద్రత కూడా పెనుసవాల్ గా మారిందని చెప్పుకొవచ్చు. మనం డైలీ అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఘటనలు వార్తలలో ఉంటున్నాయి. కామంధులు పసిపాపనుంచి పండు ముసలి వరకు ఏ ఒక్కర్ని వదలడంలేదు. మొత్తంగా ఇటవల ఇంటి నుంచి బైటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి వచ్చే వరకు కూడా పెద్ద టెన్షన్ గా మారింది. ఈ క్రమంలో ప్రతిరోజు కూడా మహిళలు, అమ్మాయిలపై అఘాయిత్యాలు వార్తలలో ఉంటున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కూడా కామంధులు మారడంలేదు. అయితే.. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇప్పటి వరకు అమ్మాయిలపై అత్యాచారాలు వార్తలలో నిలిచాయి. ఇక తాజాగా.. అబ్బాయిల్ని .. అమ్మాయిల్ని అత్యాచారం చేసిన ఘటన పంజాబ్ లోని జలంధర్ లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ప్రస్తుతం దేశంలో సంచలనంగా మారింది. పంజాబ్ లోని జలంధర్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రిపూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేశారు. రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొద్దలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారంకు పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు. మరుసటి రోజు అతను పోలీసుల దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కూడా కామంధులు మారడంలేదు. అయితే.. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇప్పటి వరకు అమ్మాయిలపై అత్యాచారాలు వార్తలలో నిలిచాయి. ఇక తాజాగా.. అబ్బాయిల్ని .. అమ్మాయిల్ని అత్యాచారం చేసిన ఘటన పంజాబ్ లోని జలంధర్ లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ప్రస్తుతం దేశంలో సంచలనంగా మారింది. పంజాబ్ లోని జలంధర్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రిపూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేశారు. రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొద్దలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారంకు పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు. మరుసటి రోజు అతను పోలీసుల దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

# ఒవైసీ కాళ్లు మొక్కి బండితో కుమ్మక్కై..

- జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ బలం లేదు
- నవీన్ యాదవ్ హవానే ఎక్కువ నడిచింది
- గెలిచింది రేవంత్ కాదు.. నవీన్ యాదవ్
- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శలు

**హైదరాబాద్,నవంబర్15:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి పలు సర్వేల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ బలం కంటే నవీన్ యాదవ్ ప్రాబల్యం ఎక్కువని తేలిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే బలం ఉంటే అజారుద్దీన్‌కు తిరిగి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గతంలో మజ్లిస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వడం ద్వారా, మీకు గెలుస్తామనే విశ్వాసం లేదని స్పష్టమవుతోందని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా బీజేపీకి చెందిన గణేశ్‌ను తీసుకువచ్చి టిక్కెట్ ఇచ్చారని, కానీ గద్దర్ కుమార్తెకు మాత్రం టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. సొంత పార్టీలో ఉన్నవారిని విస్మరిస్తూ బీజేపీ, మజ్లిస్ పార్టీల నుంచి వచ్చిన వారికి టిక్కెట్ ఇచ్చారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి గెలవలేదని, నవీన్ యాదవ్ గెలిచారని ఆయన అన్నారు. తాను అమలు చేసిన పథకాల వల్లే గెలిచానని రేవంత్ రెడ్డి భావిస్తే అది పొరపాటు అని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉందని, గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాను కూడా బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఓడిపోయారని, ఆయన గతంలో ఎంపీగా గెలిచిన మల్కాజ్‌గిరిలో ఎందరు కార్పొరేటర్లను గెలిపించారని ప్రశ్నించారు. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై మజ్లిస్ ఓట్లతో పాటు బీజేపీ ఓట్లను బదిలీ చేసుకోవడం ద్వారా గెలిచారని ఆయన విమర్శించారు.



# సీఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

**తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి**


**హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు.

# 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

**11కోట్ల రైతు కుటుంబాలకు లబ్ధి ● కేంద్ర మంత్రి చౌహాన్ వెల్లడి**

**న్యూఢిల్లీ, నవంబర్15:** దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద 21వ విడత నిధులను ఈ నెల 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 24న పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పటివరకు 20 విడతల్లో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ.3.70 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ పథకం ప్రయోజనాలు పొందాలంటే రైతుల భూమి వివరాలు తప్పనిసరిగా పీఎం-కిసాన్ పోర్టల్‌లో నమోదై ఉండాలి. అలాగే, బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కూడా తప్పనిసరి. ఈ నిబంధనలు పాటించిన రైతులకే 21వ విడత నిధులు వారి ఖాతాల్లో జమ అవుతాయి.

# ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేయాలి




- మరింత పారదర్శకంగా పని చేయాలి
- భారత రాయబారి పర్వతనేని హరీశ్
- ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి
- 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?

**న్యూఢిల్లీ, నవంబర్ 15:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.



సంపాదకీయం

# రాహుల్ రాజకీయ అపరిపక్వత

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగర్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు–ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం. తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది.



> ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ–కారగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. ఇవన్నీ విశ్లేషించని రాహుల్ తనదైన ర ఈతిలో విమర్శలు చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతను సూచించింది.

# ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

**పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం**

**మొత్తం 9మంది మృత్యువాత**

**శ్రీనగర్, నవంబర్ 15:** జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 9మంది మృతి చెందగా, 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.

ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# అనుకోకుండా జరిగిన ప్రమాదమే

**పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు**

**జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి**

**ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ**

**శ్రీనగర్, నవంబర్ 15:** శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్రకుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్)



నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి. పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ఉగ్రకుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాదవశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు.

**ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ**

పేలుడుపై కేంద్ర హోంమంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్‌ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు.

# పౌరులకు బలమైన ఈసీ అవసరం

**బీహార్ ఎన్నికలపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు**



**చెన్నై, నవంబర్ 15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా 202 సీట్లతో ఎన్డీఏ ఘన విజయాన్ని దక్కించుకోగా.. మహాగఠ్‌బంధన్ ఘోర పరాభవం పాలైంది. ఈ నేపథ్యంలో.. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ తన ప్రత్యేక విశ్లేషణను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ ప్రకటనలో ఆయన విజయం సాధించిన నితీష్ కుమార్‌కు అభినందనలు తెలుపుతూనే.. ఎన్నికల్లో గెలిచేందుకు తీవ్రంగా కష్టపడిన తేజస్వీ యాదవ్‌పై ప్రశంసలు కురిపించారు. మరోవైపు భారత ఎన్నికల సంఘం పని తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ విషయం కాస్తా జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. "బీహార్ ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయం సాధించిన సీనియర్ నాయకులు నితీష్ కుమార్ గారికి నా అభినందనలు. బీహార్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తున్నాను. అదే విధంగా అలసిపోకుండా ప్రచారం చేసిన యువ నాయకులు తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను" అని స్టాలిన్ మొదట పేర్కొన్నారు. ఆ తర్వాత ఫలితాలు ఈసీఐ దుశ్చర్యలను కడిగిపారేయవని చెప్పారు. ఈసీఐ ప్రతిష్ట ప్రస్తుతం పాతాళానికి చేరిందని చెప్పారు. ఈ దేశ పౌరులు ఒక బలమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల సంఘాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఓడిపోయిన వారిలో కూడా విశ్వాసాన్ని నింపే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీహార్ ఎన్నికల ఫలితాల ద్వారా అందరూ నేర్చుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన పాఠాలు ఉన్నాయని చెప్పిన సీఎం స్టాలిన్.. వాటిని విశ్లేషించారు. ఎన్నికల ఫలితాలు నాలుగు ప్రధాన అంశాలను ప్రతిబింబిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో ఒకటి సంక్షేమ పథకాల అమలని, రెండోది సామాజిక, సైద్ధాంతిక కూటములని తెలిపారు. ఇక మూడోది స్పష్టమైన రాజకీయ సందేశమని, నాలుగోది చివరి ఓటు పడే వరకు అంకిత భావంతో కూడిన నిర్వహణ ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను ఇండియా కూటమి నాయకులు అర్థం చేసుకోగల సమర్థులు అని.. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించగలరని స్టాలిన్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఒకవైపు విజేతను అభినందిస్తూనే.. మరోవైపు ఎన్నికల ప్రక్రియ యొక్క అత్యున్నత సంస్థ పని తీరుపై ఇంత తీవ్రంగా వ్యాఖ్యానించడం ద్వారా స్టాలిన్ దేశంలో ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల్లో విపక్షాల ఉమ్మడి వ్యూహం, ఈసీఐ పారదర్శకతపై దృష్టి పెట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాజకీయాలకు లాలూ కుమార్తె గుడ్‌బై



**పాట్నా:** ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య సంచలన ప్రకటన చేశారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు శనివారం ప్రకటించారు. దీనితో పాటు తన కుటుంబంతో సంబంధాలను కూడా తెంచుకుంటున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రకటించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి పరాజయం పాలైన మరుసటి రోజే రోహిణి ఆచార్య ఈ ప్రకటన చేయడం సంచలనమైంది. దీంతో ఆర్జేడీ కుటుంబంలో అంతర్గత కలహాలే ఇందుకు దారితీసుండవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'నేను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నారు. నా కుటుంబాన్ని కూడా వదులుకుంటున్నాను. సంజయ్ యాదవ్, రమీజ్ అడిగింది కూడా ఇదే. నేను ఈ నిందనంతా స్వీకరిస్తున్నాను' అని ఆ ట్వీట్‌లో రోహిణి ఆచార్య పేర్కొన్నారు.





# బిహార్ బీజేపీలో కలకలం

**పార్టీ నుంచి కేంద్ర మాజీమంత్రి సహా ముగ్గురు సస్పెండ్**

**పాట్నా, నవంబర్ 15:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన తర్వాతి రోజే.. బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు సీనియర్ నేతలను సస్పెండ్ చేయడం అలజడి రేపింది. ఇక సస్పెన్షన్ వేటు పడిన ముగ్గురిలో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత ఆర్‌కే సింగ్ కూడా ఉండటం గమనార్హం. ఆర్‌కే సింగ్‌తోపాటు.. ఎమ్మెల్సీ అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌లపై వేటు పడింది. ఇక బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇంఛార్జ్ అరవింద్ శర్మ ఈ ముగ్గురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీకి నష్టం కలిగించినందుకు గాను.. వారిని ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేశారు. ఆరా నియోజకవర్గం నుంచి గెలిచిన మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్ .. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి బీజేపీ నాయకత్వంపై, బిహార్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇక మరీ ముఖ్యంగా బిహార్ బీజేపీలో కీలక నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. ఎన్నికల వ్యూహకర్త, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేసిన అవినీతి ఆరోపణలకు తోడు.. ఆర్‌కే సింగ్ కూడా సామ్రాట్ చౌదరిపై తీవ్ర విమర్శలు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి, బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్‌ను.. హత్య నిందితులు అంటూ ఆర్‌కే సింగ్ అభివర్ణించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇలాంటి నాయకులకు ఓటు వేయడం కంటే.. నీళ్లలో మునిగి చావడం మంచిదని బిహార్ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి.. చదువుకున్న చదువుపై వచ్చిన అనుమానాలను ఆయన నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. జేడీయూకు చెందిన గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అనంత్ సింగ్‌ను టార్గెట్ చేస్తూ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్‌కే సింగ్ తీవ్ర విమర్శలు చేసిన.. సామ్రాట్ చౌదరి, ఆర్‌కే సింగ్ కూడా తమ నియోజకవర్గాల్లో ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. బిహార్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఆర్‌కే సింగ్.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర హెూం శాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2013లో బీజేపీలో చేరిన ఆర్‌కే సింగ్.. 2014, 2019లో ఆరా నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2014 నరేంద్ర మోదీ కేబినెట్‌లో.. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. బీజేపీ తీసుకున్న ఈ సస్పెన్షన్ నిర్ణయం కేవలం తాత్కాలిక ప్రక్రియ మాత్రమేనని.. త్వరలోనే ఈ ముగ్గురినీ పార్టీ నుంచి బహిష్కరించనున్నట్లు బిహార్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం
16 నవంబర్ 2025
కరీంనగర్
5

# గర్భిణులు ఇవి తినొద్దు!

## తింటే బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదం..



గర్భం దాల్చిన మహిళలు ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాలన్న విషయం అందరికీ తెలిసిందే. వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆ ఆహారం శిశువు ఎదుగుదలకు, పుట్టుక లోపాలు రాకుండా ఉండేందుకు సహాయం చేయాలి. అలాంటి ఆహారాన్నే గర్భిణీలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వారి ఆహారంపై వైద్యులు, పోషకాహార నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అయితే గర్భిణీలు కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం పూర్తిగా మానేయాలి. లేదంటే శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. పుట్టుక లోపాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. గర్భిణీలు ఏ ఆహారం తీసుకోవాలనుకున్నా డాక్టర్ సలహా పాటిస్తే ఉత్తమం. లేదా పోషకాహార నిపుణులను సైతం సంప్రదించవచ్చు.

**రెడీ టు ఈట్ ఫుడ్స్..**

గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ రెడీ టు ఈట్ ఫుడ్స్‌ను అసలు తినకూడదు. తింటే వారికి పుట్టబోయే పిల్లలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. రెడీ టు ఈట్ ఫుడ్ అంటే ప్యాక్‌లో ఉండే ఆహారాలకు కొద్దిగా నీళ్లు కలిపి లేదా వేడి చేసి లేదా నూనె కలిపి వండేవి అన్నమాట. అలాంటి ఆహారాలను కేవలం కొన్ని నిమిషాల్లోనే వండవచ్చు. అలాంటి ఆహారాలనే తినకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక గర్భిణీలు చేపలు, రొయ్యలను తినడం మానేయాలి. ఎందుకంటే అవి సీ ఫుడ్ జాబితాకు చెందుతాయి. ఆ ఆహారంలో పాదరసం అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. అలాంటి ఆహారాలు శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి. కనుక వాటిని తినకపోవడమే మంచిది.

**పచ్చి కోడిగుడ్లు..**

గర్భిణీలు ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలను కూడా తినకూడదు. అలాంటి ఆహారాలను తప్పనిసరిగా తినాల్సి వస్తే కచ్చితంగా బాగా ఉడికించి తినాలి. కీమా రూపంలో తీసుకుంటే మేలు జరుగుతుంది. గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ కోడిగుడ్లను పచ్చిగా తినకూడదు. అలాంటి గుడ్లలో సాల్మోనెల్లా బ్యాక్టీరియా అధికంగా ఉంటుంది. ఇది తల్లికి, శిశువుకు ఇన్‌ఫెక్షన్లను కలిగించే ప్రమాదం ఉంటుంది. కనుక పచ్చి గుడ్లను తినకూడదు. బాగా ఉడకబెట్టిన గుడ్లను తింటే మేలు జరుగుతుంది. ఇవి అనేక పోషకాలను అందిస్తాయి. గర్భం దాల్చిన మహిళలు టీ, కాఫీలను అధికంగా తాగకూడదు. వీటిల్లో ఉండే కెఫీన్ ఆరోగ్యానికి హాని చేస్తుంది. గర్భస్థ శిశువు ఆరోగ్యంపై కెఫీన్ దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక టీ, కాఫీలను అతిగా సేవించకూడదు.

**మొలకలు..**

గర్భిణీలు మొలకెత్తిన గింజలను తినవచ్చు. కానీ నేరుగా తినకూడదు. మొలకల్లో సాల్మోనెల్లా బ్యాక్టీరియా ఉంటుంది. కనుక వాటిని శుభ్రంగా కడిగి పెనంపై కాస్త వేయించి తింటే మేలు జరుగుతుంది. మొలకలకు కాస్త నెయ్యి కలిపి తింటే ఇంకా ఎంతో ఉపయోగం ఉంటుంది. గర్భిణీలు పాలను తాగే విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. పాలను బాగా మరిగించి తాగాల్సి ఉంటుంది. లేదంటే సరిగ్గా జీర్ణం కావు. పాలను తాగితే అందులో చక్కెర కలపకుండా తాగాలి. అవసరం అనుకుంటే డాక్టర్ సూచన మేరకు అందులో కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఇక ప్యాకెట్లలో అమ్మే పండ్ల రసాలను సైతం గర్భిణీలు తాగకూడదు. వీటిల్లో ఉండే రసాయనాలు బిడ్డ ఆరోగ్యపై ప్రభావం చూపిస్తాయి. కనుక పండ్ల రసాలను సేవిస్తే ఇంట్లోనే సహజసిద్ధంగా తయారు చేసి తాగాలి. ప్యాకెట్లలో ఉండేవి తాగకూడదు. ఇక గర్భిణీలు మద్యాన్ని ఎట్టి పరిస్థితిలోనూ సేవించకూడదు. ఇది బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అలాగే కూరగాయలను బాగా కడిగి వండిన తరువాతే తినాలి. జంక్ ఫుడ్‌ను పూర్తిగా మానేయాలి. ఇలా ఆహారం విషయంలో గర్భిణీలు జాగ్రత్తలు పాటిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది. పుట్టుక లోపాలు లేకుండా జన్మిస్తారు.



## బొప్పాయి పండ్లే కాదు, విత్తనాలను కూడా తినవచ్చని మీకు తెలుసా..?

# వీటితో ఎన్ని లాభాలు కలుగుతాయంటే..?

బొప్పాయి పండ్లను తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటారు. అయితే బొప్పాయి పండ్లే కాదు, వాటిల్లో ఉండే విత్తనాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. చాలా మంది ఈ పండ్లను తిన్న తరువాత వాటిల్లో ఉండే విత్తనాలు పడేస్తారు. కానీ పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలోని విత్తనాలను కూడా మనం తినవచ్చు. ఇవి ఎన్నో పోషకాలను కలిగి ఉంటాయి. కనుక ఈ విత్తనాలను తింటే మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. బొప్పాయి పండ్లలోని విత్తనాలు మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ విత్తనాలను రోజుకు మనం పావు టీస్పూన్ మోతాదులో నేరుగా అలాగే తినవచ్చు. ఇలా తినలేమని అనుకునేవారు ఈ విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి తినవచ్చు. ఆ పొడిని మనం రోజూ తినే ఆహారాలపై చల్లి కూడా తినవచ్చు. ఇలా తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

బొప్పాయి పండ్లలో మాదిరిగానే వాటి విత్తనాల్లోనూ పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో ఉండే ప్రోటీన్లను సరిగ్గా జీర్ణం చేస్తుంది. దీంతో కండరాలకు శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. అతిగా భోజనం చేసినప్పుడు కూడా ఈ విత్తనాలను తింటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. అజీర్తి సమస్య తలెత్తదు. ఈ విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకం సమస్యను తగ్గిస్తుంది. పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యర్థాలను సులభంగా బయటకు పంపిస్తుంది.

**లివర్, కిడ్నీల ఆరోగ్యానికి..**

ఈ విత్తనాల్లో యాంటీ పారాసైటిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ విత్తనాలను తింటుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులు నశిస్తాయి. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. పొట్టలో పురుగులు ఉన్నవారు ఈ విత్తనాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. బొప్పాయి విత్తనాలను తినడం వల్ల కిడ్నీలు, లివర్ ఆరోగ్యంగా ఉంటాయి. ఆయా భాగాల్లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోయి అవి శుభ్రంగా మారుతాయి. ఈ విత్తనాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు డీటాక్సిఫయింగ్ గుణాలను సైతం కలిగి ఉంటాయి. కనుక కిడ్నీలు, లివర్ శుభ్రంగా మారుతాయి. కిడ్నీలపై పడే ఆక్సీకరణ ఒత్తిడి ప్రభావం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ విత్తనాల్లో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు.

**ఎలా తినాలి..?**

బొప్పాయి విత్తనాలు ఘాటైన, చేదైన రుచిని కలిగి ఉంటాయి. ఆవాల రుచిలా అనిపిస్తాయి. అయితే ఈ విత్తనాలను తినడం ప్రారంభిస్తే వీటిని ముందుగా తక్కువ మోతాదులో తినాలి. తరువాత మోతాదును పెంచవచ్చు. ముందుగా 3 లేదా 5 విత్తనాలను లేదా పావు టీస్పూన్ విత్తనాలను నేరుగా తినవచ్చు. నేరుగా తినలేకపోతే ఈ విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని అరటీస్పూన్ మోతాదులో తినవచ్చు. దీన్ని మీరు తీసుకునే స్మూతీలు, పెరుగు, తేనెతో కలిపి తీసుకోవచ్చు. ఈ విత్తనాల పొడి ఘాటుగా ఉంటుంది కనుక కారం, మిరియాలకు ప్రత్యామ్నాయంగా కూడా దీన్ని ఉపయోగించవచ్చు. సలాడ్స్, సూప్‌లు, వేపుళ్లు వంటి వాటిపై ఈ విత్తనాల పొడిని చల్లి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. బొప్పాయ విత్తనాలను గర్భిణీలు, పాలిచ్చే తల్లులు తినకూడదు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడే వారు కూడా ఈ విత్తనాలను తినకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ బొప్పాయి విత్తనాలను తింటుంటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## చలికాలంలో చర్మం పగలకుండా సురక్షితంగా, కాంతివంతంగా ఉండాలంటే ఈ ఆహారాలను తినండి..!

చలికాలంలో చాలా మందికి సహజంగానే చర్మం పగులుతుంది. కొందరికి చర్మం పగలడంతోపాటు దురదలు కూడా వస్తుంటాయి. చర్మంపై పొట్టు రాలి అంద విహీనంగా కూడా కనిపిస్తుంది. చర్మం కాంతిహీనంగా మారి డల్‌గా కనిపిస్తుంది. ఈ క్రమంలోనే చలికాలంలో చర్మాన్ని రక్షించుకోవడం కష్టంగా మారుతుంది. అయితే చలికాలంలో చల్ల గాలి వల్ల చర్మంలో ఉండే తేమ బయటకు వెళ్తుంది. దీంతో చర్మం పొడిగా మారుతుంది. ఫలితంగా చర్మం పొట్టు రాలడం, దురదగా ఉండడం వంటివి సంభవిస్తాయి. అయితే చలికాలంలో ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకుంటే దాంతో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఉండే ఆహారాలను తీసుకుంటే ఈ సీజన్‌లో చర్మానికి ఎంతో మేలు జరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..**


ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తీసుకుంటే చర్మం సురక్షితంగా ఉంటుంది. ఇవి శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటాయి. అందువల్ల చర్మంపై ఉండే ఎరుపుదనం, దురద వంటివి తగ్గిపోతాయి. చర్మ కణాలు సురక్షితంగా ఉంటాయి. చర్మంలో ఉండే తేమ బయటకు వెళ్లకుండా అడ్డుకోవచ్చు. దీంతో చర్మం పొడిబారకుండా తేమగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు మనకు ఎక్కువగా చేపలు, వాల్ నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలు, అవకాడో, ఆలివ్ ఆయిల్, బాదంపప్పు, బ్రెజిల్ నట్స్, పొద్దు తిరుగుడు విత్తనాలు వంటి ఆహారాల్లో లభిస్తాయి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు విటమిన్ ఇ, జింక్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి చర్మాన్ని సురక్షితంగా ఉంచుతాయి.

**కూరగాయలు, పండ్లు..**

నీటి శాతం అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను తీసుకుంటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఇవి చర్మానికి కావల్సిన తేమను అందిస్తాయి. చర్మం పొడిబారకుండా చూస్తాయి. కీరదోస, కొత్తిమీర, పుచ్చకాయ, నారింజ పండ్లు వంటి ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది. అలాగే చికెన్ లేదా వెజిటబుల్ సూప్‌లను తాగవచ్చు. ఇవి కూడా చర్మానికి కావల్సిన తేమను అందించి చర్మాన్ని పగలకుండా చూస్తాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తినడం వల్ల కూడా చర్మానికి సంరక్షణ లభిస్తుంది. వీటి వల్ల చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. చర్మ కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా క్యాప్సికం, బ్రోకలీ, కివి, పాలకూర, క్యారెట్లు, చిలగడదుంపలు, గుమ్మడికాయలు, పప్పు దినుసులు, శనగలు వంటి ఆహారాల్లో లభిస్తాయి. కనుక వీటిని తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**ప్రో బయోటిక్ ఆహారాలు..**

ప్రో బయోటిక్ ఆహారాలను ఈ సీజన్ లో రోజూ తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవి చర్మ కణాలను రక్షిస్తాయి. చర్మం వాపులకు గురి కాకుండా చూస్తాయి. దీని వల్ల చర్మం పగలకుండా సురక్షితంగా ఉంటుంది. పెరుగు, మజ్జిగ, పాలు వంటివి ఈ కోవకు చెందుతాయి. కనుక ఈ ఆహారాలను ఈ సీజన్‌లో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇక చలికాలంలో చర్మం సురక్షితంగా ఉండాలంటే మద్యం అతిగా సేవించకూడదు. అలాగే టీ, కాఫీలను కూడా మరీ అతిగా తాగకూడదు. చక్కెర పానీయాలను తీసుకోవడం మానేయాలి. ప్రాసెస్ చేయబడిన ఆహారాలను ఎట్టి పరిస్థితిలోనూ తీసుకోకూడదు. ఈ విధంగా ఆహారం విషయంలో పలు జాగ్రత్తలను పాటిస్తే చలికాలంలో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. చర్మం పగలకుండా ఉంటుంది.






## ఘనంగా బాలల దినోత్సవం

**ప్రజానావ, తాండూర్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుంది. నేటి బాలలే రేపటి పౌరులని, రేపటి తరాల భవిష్యత్తును తమ భుజాలపై మోస్తున్న చిన్నారి బాల బాలికలందరికి మండలంలోని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యా భారతి పాఠశాల విద్యార్థులు దేశం కోసం పోరాడిన ఎంతోమంది త్యాగధనుల వేషధారణలో సాంస్కృతిగా నృత్యాలతో మహనీయుల జ్ఞాపకాలను గుర్తు చేశారు.

## మున్నూరుకాపు నిజామాబాద్ జిల్లా అధ్యక్షునికి సన్మానం



**ప్రజానావ, ఉట్నూర్:** నిజమాబాద్ జిల్లా మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ధర్మపురి సంజయ్ ను ఆ సంఘం ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు బొడ్డు కిరణ్, గౌరవ అధ్యక్షులు నాగన్న నల్లోల్ల చంద్రకాంత్, ఉపాధ్యక్షులు ధరణి రాజేష్, కందుకూరి విజయ్ సిద్ధం నవీన్ లు ఘనంగా సత్కరించారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ మున్నూరుకాపులు ఆర్థికంగా, విద్యాపరంగా, పారిశ్రామికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మున్నూరు కాపులందరూ ఐక్యతతో ఉండాలని పిలుపునిచ్చారు.

## ప్రజల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

**ప్రజానావ, హత్నూర:** ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఆదేశానుసారం హత్నూర గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. బాణసంచాలు పేల్చి పరస్పరం మిఠాయిలు పంచుకుంటూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ ఏకతాటిపై నిలిచి సమిష్టిగా చేసిన ప్రచారమే పార్టీ ఘనవిజయానికి కారణమైందని కొనియాడారు. ప్రభుత్వం తీసుకువస్తున్న ప్రజా సంక్షేమ పథకాల్లో భాగమైన ఆరు గ్యారంటీలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల కిష్టయ్య, గ్రామ అధ్యక్షుడు నల్లోల్ల పెంటయ్య, పేంటేష్, లక్ష్మీనారాయణ, ఆకుల నరేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ ఖదీర్, వల్లిగారి కృష్ణ, నసీర్, లింగం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**ప్రజానావ, ఏఎస్ రావు నగర్:** ఏఎస్ రావు నగర్ లోని భాష్యం పాఠశా లలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్ఈఓ మార్కండేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి సమాజ సేవకులు అన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరమని వారిని జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఉందన్నారు. భాష్యం విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో సెంట్రల్ లెవెల్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పిల్లలంటే ఎంతో ప్రేమ, ఆప్యాయత చూపేవారని, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. సీఈవో చైతన్య మాట్లాడుతూ భవిష్యత్తుకు బాల్య దశ ఎంతో కీలకమైంది అన్నారు. ప్రధానోపాధ్యాయుడు అమరేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు వనిత బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# ఇందిరమ్మ ఇండ్లతో సొంత ఇంటి కల

- ప్రభుత్వ సాయంతో ఇళ్లు పూర్తి చేసుకోవాలి
- మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- అనంతారంలో ఇందిరమ్మ ఇంటిలో గృహ ప్రవేశం
- హాజరైన ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజానావ, ఇల్లంతకుంట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంత ఇంటి కల నెరవేరుతున్నదని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.

### ఫిల్లర్ రూఫింగ్ తో ఖర్చు ఆదా

ఇల్లంతకుంటలో ఉన్న 40, ఓబులాపూర్ లో 24 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేసి, ప్రొసీడింగ్స్ ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ కలిసి ప్రారంభించారు. ఇంటిలో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు. అనంతారం గ్రామంలో గన్నెపల్లి అనూష అనే లబ్ధిదారు ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకోగా, నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. గృహ ప్రవేశం చేసి, లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని వెల్లడించారు. నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తుది దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసి, గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ శశికళ, హౌసింగ్ డీఈ ఖాజా ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజానావ, వేములవాడ:** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 19 మంది లబ్ధిదారులకు 7లక్షల విలువ గల రూరల్ మండల పరిధిలో అర్హులైన 10 మంది లబ్ధిదారులకు 03 లక్షల 48 వేల విలువ గల,అర్బన్ మండల పరిధిలో 6 లక్షల విలువ గల 16 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పైచిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనితెలిపారు. గత ప్రభుత్వం ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**ప్రజానావ, సిరిసిల్ల:** గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. ఇక్కడ డీటీడబ్ల్యూఓ సంగీత, ఏఓ రాంరెడ్డి, డీఎం డబ్ల్యూఓ భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బీర్సాముండా జయంతి

**ప్రజానావ, సిరిసిల్ల:** బిర్సా ముండా జయంతిని సిరిసిల్ల పట్టణంలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకు ముందు పట్టణ కమిటీ అత్యవసర సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు శ్రీ ధూమాల శ్రీకాంత్ మాట్లాడుతూ "బిర్సా ముండా భారత గిరిజన సమాజ చరిత్రలో అజరామర వీరుడు. ఆయన చేసిన పోరాటం న్యాయం, స్వాభిమానం, దేశభక్తికి ప్రతీక. బీజేపీ ఎల్లప్పుడూ గిరిజన అభ్యున్నతికి కట్టుబడి పనిచేసింది. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సిరిసిల్ల పట్టణంలో గిరిజన సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం పార్టీ ధ్యేయం" అని అన్నారు. సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.



# భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ రాజన్న దేవస్థాన అనుబంధ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం ముగుస్తున్న సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల రద్దీ పెరగడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పలు చర్యలు చేపట్టారు. ఆలయ ఈవో రమాదేవి, పట్టణ సీఐ వీర ప్రసాద్ ఆలయ పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. కోడె క్యూలైన్, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం, లడ్డు కౌంటర్, ప్రోటోకాల్ ఆఫీస్ వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్లా గౌడ్, డీఈ రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం 16 నవంబర్ 2025 కరీంనగర్


# రెండో ఇన్నింగ్స్‌లో కుప్పకూలిన దక్షిణాఫ్రికా

## జడేజా స్పిన్ మాయాజాలం

### భారత్‌పై 63 పరుగుల స్వల్ప ఆధిక్యం

### భారత్ 189 పరుగులకు ఆలౌట్

### రసవత్తరంగా సాగుతున్న తొలి టెస్టు

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆటలో టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా తన స్పిన్‌తో అద్భుతం చేశాడు. పెవిలియన్ ఎండ్ నుంచి సుడులు తిరిగే బంతులు విసిరి సఫారీ బ్యాటింగ్ లైనప్‌ను అతలాకుతలం చేశాడు. జడేజా ధాటికి రెండో రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్‌లో 35 ఓవర్లలో 93 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. కేవలం 63 పరుగుల ఆధిక్యంలో ఉన్న దక్షిణాఫ్రికా ఓటమి అంచున నిలిచింది. ఈ మ్యాచ్ మూడో రోజే ముగిసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 189 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్‌కు 30 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. కేఎల్ రాహుల్ (39), వాషింగ్టన్ సుందర్ (29) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ హార్మర్ 4 వికెట్లు, మార్కో యన్సెన్ 3 వికెట్లతో ఆకట్టుకున్నారు. స్వల్ప ఆధిక్యం మాత్రమే కావడంతో మ్యాచ్ సమంగా ఉందని అంతా భావించారు. దీనికి తోడు మెడ నొప్పితో శుభ్‌మన్ గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడం భారత్‌కు ఇబ్బందిగా మారింది. కానీ, భారత స్పిన్నర్లు రంగంలోకి దిగాక మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. ముఖ్యంగా రవీంద్ర జడేజా తన స్పిన్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. ఈడెన్ గార్డెన్స్ పిచ్ రెండో రోజు స్పిన్నర్లకు స్వర్గధామంగా మారింది. పిచ్ పై పగుళ్ల కారణంగా బంతి అనూహ్యంగా బౌన్స్ అవుతూ, షార్ప్ గా టర్న్ అవ్వడంతో బ్యాటింగ్ చేయడం కష్టసాధ్యంగా మారింది. ఈ అవకాశాన్ని జడేజా అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నాడు. ఐడెన్ మార్‌క్రమ్‌ను స్వీప్ షాట్ ఆడేలా ప్రేరేపించి, షార్ట్ లెగ్‌లో ధ్రువ్ జురెల్ చేతికి చిక్కేలా చేశాడు. ఆ తర్వాత కాసేపటికే వియాన్ ముల్డర్‌ను బోల్తా కొట్టించి స్టాండిన్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చేలా చేశాడు. అదే ఓవర్‌లో టోనీ డి జోర్జిని కూడా పెవిలియన్‌కు పంపాడు. ట్రిస్టన్ స్టబ్స్‌ను ఒక అద్భుతమైన బంతితో క్లీన్ బౌల్డ్ చేసి సఫారీల పతనాన్ని శాసించాడు. ఒక ఎండ్‌లో కెప్టెన్ టెంబా బవుమా (29 నాటౌట్) నిలకడగా ఆడుతున్నా, మరో ఎండ్‌లో వికెట్లు టపటపా రాలిపోయాయి. కైల్ వెర్రెయిన్ భారీ షాట్‌కు ప్రయత్నించి అక్షర్ పటేల్ బౌలింగ్‌లో మిడిల్ స్టంప్‌ను పోగొట్టుకున్నాడు. ఆట ముగిసే కొద్ది నిమిషాల ముందు కుల్దీప్ యాదవ్ కూడా తన ఖాతాలో వికెట్ వేసుకున్నాడు. మార్కో యన్సెన్ కొట్టిన బంతిని స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ రెండు ప్రయత్నాల్లో పట్టుకుని దక్షిణాఫ్రికాను మరింత కష్టాల్లోకి నెట్టాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ పిచ్‌పై 125 పరుగుల లక్ష్యం కూడా ఛేదించడం కష్టమే. అయితే ఆ లక్ష్యాన్ని నిర్దేశించాలంటే సఫారీలు తమ ప్రస్తుత స్కోరును దాదాపు రెట్టింపు చేయాల్సి ఉంటుంది. చేతిలో కేవలం 3 వికెట్లు మాత్రమే ఉన్నందున అది దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. దీంతో ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో భారత్ విజయం దాదాపు ఖాయమైనట్లే. మూడో రోజు తొలి సెషన్‌లోనే మ్యాచ్ ఫలితం తేలిపోయే అవకాశాలున్నాయి.







## రవీంద్ర జడేజా అరుదైన ఘనత..

భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో ఓ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. 4000 పరుగులు, 300 వికెట్లు సాధించిన దిగ్గజాల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆటలో ఈ ఘనతను సాధించాడు. తన ఇన్నింగ్స్‌లో 10వ పరుగు పూర్తి చేసిన జడేజా, టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటాడు. దీంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో 4000 పరుగులు, 300కు పైగా వికెట్లు తీసిన నాలుగో ఆటగాడిగా జడేజా నిలిచాడు. ఇంతకు ముందు ఈ జాబితాలో దిగ్గజాలు ఇయాన్ బోథమ్, కపిల్ దేవ్, డానియల్ వెటోరి మాత్రమే ఉన్నారు. కేవలం 87 టెస్టుల్లోనే జడేజా ఈ ఘనత సాధించడం విశేషం. అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న ఆటగాళ్ల జాబితాలో ఇయాన్ బోథమ్ (72 టెస్టులు) తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. జడేజా తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు 6 సెంచరీలు, 27 అర్ధ సెంచరీలతో పాటు 331 వికెట్లు పడగొట్టాడు. ఇదే మ్యాచ్‌లో మరో ఇద్దరు భారత ఆటగాళ్లు కూడా కీలక మైలురాళ్లు అందుకున్నారు. కేఎల్ రాహుల్ టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటి, ఈ ఘనత సాధించిన 18వ భారత బ్యాటర్‌గా నిలిచాడు. మరోవైపు వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఓ అద్భుతమైన రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు (91) బాదిన భారత ఆటగాడిగా వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరాడు.

## శుభ్‌మన్ గిల్‌కు గాయం!




సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో మైదానం వీడాడు. వాషింగ్టన్ సుందర్(29) ఔటైన వెంటనే నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శుభ్‌మన్ గిల్ మూడు బంతులకే పెవిలియన్ బాట పట్టాడు. తొలి రెండు బంతులను డాట్ చేసిన గిల్.. మూడో బంతిని స్లాగ్ స్వీప్ షాట్‌తో బ్యాక్‌వార్డ్ స్క్వేర్ దిశగా బౌండరీ బాదాడు. అయితే ఈ షాట్ ఆడిన అనంతరం అతను మెడ నొప్పితో బాధపడ్డాడు. ఫిజియోలు వచ్చి మాట్లాడగా.. బ్యాటింగ్ చేయలేనని చెప్పాడు. దాంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. అయితే శుభ్‌మన్ గిల్‌కు నిద్రలో మెడ పట్టేసినట్లు తెలుస్తుంది. అయినా జట్టు కోసం అతను బ్యాటింగ్ చేసేందుకు ప్రయత్నించాడు. కానీ తన వల్ల కాకపోవడంతో రిటైర్డ్ హర్ట్‌గా బరిలోకి దిగాడు. మెడ నొప్పి కాస్త తగ్గిన తర్వాత శుభ్‌మన్ గిల్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగే ఛాన్స్ ఉంది. శుభ్‌మన్ గిల్ వెనుదిరగడంతో రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడు. తనదైన బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడిన అతన్ని కార్బిన్ బోష్ తెలవైన బంతితో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో రోజు ఆట లంచ్ బ్రేక్ సమయానికి భారత్ 45 ఓవర్లలో 4 వికెట్లకు 138 పరుగులు చేసింది. భారత్ ఇంకా 21 పరుగుల వెనుకంజలో ఉంది. క్రీజులో జడేజా(11 బ్యాటింగ్)తో పాటు ధ్రువ్ జురెల్(5 బ్యాటింగ్) ఉన్నాడు.

## టెస్టుల్లో పంత్ సరికొత్త చరిత్ర..

టీమిండియా వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. భారత మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును పంత్ అధిగమించాడు. దక్షిణాఫ్రికాతో కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో కేశవ్ మహారాజ్ బౌలింగ్‌లో లాంగ్-ఆన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన పంత్, ఈ ఫార్మాట్‌లో 92వ సిక్సర్‌ను నమోదు చేశాడు. దీంతో 91 సిక్సర్లతో ఉన్న సెహ్వాగ్ రికార్డు బద్దలైంది. ఇదే మ్యాచ్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయంతో మైదానాన్ని వీడాడు. కేవలం మూడు బంతులు ఆడిన తర్వాత మెడ నొప్పితో ఇబ్బంది పడటంతో అతడు రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.




# 10 ఫ్రాంచైజీల రిటెన్షన్ లిస్టు విడుదల

ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలం నేపథ్యంలో 10 ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను ప్రకటించాయి. ఈ వివరాలను అధికార బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్ వేదికగా వెల్లడించారు. పది జట్లు తమకు అవసరమైన ఆటగాళ్లను రిటైన్ చేసుకొని భారంగా మారిన ప్లేయర్లను వేలంలోకి వదిలేసాయి. అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది. అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది.

**2. చెన్నై సూపర్ కింగ్స్**

రిలీజ్ లిస్ట్: రాహుల్ త్రిపాఠి, వాన్ష్ బేడీ, ఆండ్రూ సిద్ధార్థ్, రచిన్ రవీంద్ర, సామ్ కరణ్, దీపక్ హుడా, విజయ్ శంకర్, షేక్ రషీద్, కమలేష్ నాగర్‌కోటి, మతీష పతీరణ.

రిటైన్ లిస్ట్: రుతురాజ్ గైక్వాడ్(కెప్టెన్), ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, మహేంద్ర సింగ్ ధోనీ, ఉర్విల్ పటేల్, సంజూ శాంసన్(ట్రేడ్ ఇన్), దేవాన్ కాన్వే, రవీంద్ర జడేజా, శివమ్ దూబే, జేమీ ఓవర్టన్, రామకృష్ణ ఘోష్, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, గుర్జన్‌ప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, శ్రేయస్ గోపాల్, ముఖేష్ చౌదరి.

**3. సన్‌రైజర్స్ హైదరాబాద్**

రిలీజ్ లిస్ట్: అభినవ్ మనోహర్, అథర్వ టైడ్, సచిన్ బేబీ, వియాన్ మల్డర్, మహమ్మద్ షమీ, సిమర్జిత్ సింగ్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను

రిటైన్ లిస్ట్: ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, ఆర్ సమరన్, ఇషాన్ కిషన్, హెన్రీచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, కామిందు మెండీస్, హర్షల్ పటేల్, బ్రైడన్ కార్స్, ప్యాట్ కమిన్స్, జయదేవ్ ఉనాద్కట్, ఇషాన్ మలింగా, జీషన్ అన్సారీ.

**4. లక్నో సూపర్ జెయింట్స్**

రిలీజ్ లిస్ట్: ఆర్యన్ జుయల్, డేవిడ్ మిల్లర్, యువరాజ్ చౌదరీ, రాజ్‌వర్ధన్ హంగార్గేకర్, శార్దూల్ ఠాకూర్(ట్రేడ్ ఔట్), ఆకాష్ దీప్, రవి బిష్ణోయ్, షమర్ జోసెఫ్

రిటైన్ లిస్ట్: అబ్దుల్ సమద్, ఆయుష్ బదోని, ఎయిడెన్ మార్క్‌రమ్, మాథ్యూ బ్రిట్జ్‌కే, హిమ్మత్ సింగ్, రిషభ్ పంత్, నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్, షెహ్‌బాజ్ అహ్మద్, అర్షిన్ కులకర్ణి, మహమ్మద్ షమీ(ట్రేడ్ ఇన్), మయాంక్ యాదవ్, ఆవేష్ ఖాన్, ఎమ్ సిద్దార్థ్, దిగ్వేష్ రతి, ప్రిన్స్ యాదవ్, ఆకాష్ సింగ్.

**5. ఢిల్లీ క్యాపిటల్స్**

రిలీజ్ లిస్ట్: ఫాఫ్ డుప్లెసిస్, జాక్ ఫ్రేజర్ మెక్‌గర్క్, డోనావన్ ఫెర్రెరా(ట్రేడ్ ఔట్), సెదిఖుల్లా అటల్, మానవ్ కుమార్, మోహిత్ శర్మ, దర్షన్ నల్కండే

రిటైన్ లిస్ట్: ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్, అక్షర్ పటేల్, అషుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, మాదవ్ తివారి, త్రిపుర విజయ్, అజయ్ మండల్, కుల్దీప్ యాదవ్, మిచెల్ స్టార్క్, టీ నటరాజన్, ముఖేష్ కుమార్, దుష్మంత్ చమీరా

**6. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**

రిలీజ్ లిస్ట్: స్వస్తిక్ చికరా, మయాంక్ అగర్వాల్, టీమ్ సిఫెర్ట్, లియామ్ లివింగ్ స్టోన్, మనోజ్ భాండగే, లుంగి ఎంగిడి, బ్లెస్సింగ్ ముజర్బానీ, మోహిత్ రతీ

రిటైన్ లిస్ట్:రజత్ పటీదార్(కెప్టెన్), విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేశ్ శర్మ, కృనాల్ పాండ్యా, స్వప్నిల్ సింగ్, టీమ్ డేవిడ్, రొమారియో షెఫర్డ్, జాకోబ్ బెతెల్, జోష్ హాజెల్ వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, నువాన్ తుషార, రసిక్ సలామ్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మ

**7. రాజస్థాన్ రాయల్స్**

రిలీజ్ లిస్ట్: కృనాల్ సింగ్ రాథోడ్, నితీష్ రాణా(ట్రేడ్ ఔట్), సంజూ శాంసన్(ట్రేడ్ ఔట్), వానిందు హసరంగా, మహీష్ తీక్షణ, ఫజలక్ ఫరూఖీ, ఆకాశ్ మద్వాల్, ఆశోక్ శర్మ, కుమార్ కార్తికేయ

రిటైన్ లిస్ట్: యశస్వి జైస్వాల్, షిమ్రాన్ హెట్‌మైర్, వైభవ్ సూర్యవంశీ, శుభమ్ దూబే, లుహన్ డ్రీ ప్రిటోరియస్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, రవీంద్ర జడేజా(ట్రేడ్ ఇన్), సామ్ కరణ్(ట్రేడ్ ఇన్), డీ ఫెర్రెరియా(ట్రేడ్ ఇన్), జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ, యుధ్‌వీర్ శర్మ, క్వేన్ మఫకా, నండ్రే బర్గర్.

**9. పంజాబ్ కింగ్స్**

రిలీజ్ లిస్ట్: జోష్ ఇంగ్లీస్, ఆరోన్ హర్డీ, గ్లేన్ మ్యాక్స్‌వెల్, కుల్దీప్ సేన్, ప్రవీణ్ దూబే

రిటైన్ లిస్ట్: శ్రేయస్ అయ్యర్, నెహాల్ వధేరా, ప్రియాన్ష్ ఆర్య, శశాంక్ సింగ్, పైలా అవినాష్, హర్నూర్ పన్ను, ముషీర్ ఖాన్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, విష్ణు వినోద్, మార్కస్ స్టోయినీస్, మార్కో జాన్సెన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, సర్యాన్ష్ షెగ్దే, మిచెల్ ఓవెన్,




అర్ష్‌దీప్ సింగ్, వైశాఖ్ విజయ్‌కుమార్, యశ్ ఠాకూర్, గ్జేవియర్ బార్ట్‌లెట్, లాకీ ఫెర్గూసన్, యుజ్వేంద్ర చాహల్, హర్‌ప్రీత్ బ్రార్.

**10. ముంబై ఇండియన్స్**

రిలీజ్ లిస్ట్: సత్య నారయణ రాజు, రీస్ టాప్లీ, కేఎల్ శ్రీజిత్, కర్ణ్ శర్మ, అర్జున్ టెండూల్కర్(ట్రేడ్ ఔట్), బెవాన్ జేకబ్స్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, లిజాడ్ విలియమ్స్, విఘ్నేష్ పుత్తూర్

రిటైన్ లిస్ట్: హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, ట్రెంట్ బౌల్ట్, ర్యాన్ రికెల్టన్, దీపక్ చాహర్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రాజ్ బవా, రాబిన్ మింజ్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్(ట్రేడ్ ఇన్), శార్దూల్ ఠాకూర్(ట్రేడ్ ఇన్), మయాంక్ మార్కండే(ట్రేడ్ ఇన్)

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...







## బలవంతంగా సీన్స్ చేయించారు



టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన 'కలర్ ఫోటో' సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహరాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది.తాజాగా 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా ఇంటిమేట్ సీన్స్ చేయాలని తనను ఎలా బలవంతం చేశారో చెప్పుకొచ్చింది. "నాకు కథ చెప్పినప్పుడు ఎక్కడా రొమాన్స్ సీన్స్ గురించి చెప్పలేదు. అది నాకు రెండో సినిమా మాత్రమే. కథ నచ్చి ఓకే చేశా. కానీ షూటింగ్‌కి వెళ్లాక కిస్ సీన్ చేయాలని చెప్పడంతో షాకయ్యా. ఆ టైమ్‌లో అర్జున్ రెడ్డి బ్లాక్‌బస్టర్ అవడంతో మా టీమ్‌కి కూడా అలాంటి సీన్స్ పెడితే మూవీకి హైప్ వస్తుందని అనిపించింది. 'ఇది ట్రెండ్%ొ% ఇలా చేస్తే సినిమా బాగా వర్కౌట్ అవుతుంది' అంటూ నన్ను ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. చెప్పినట్లు చేయకపోతే కొత్త అమ్మాయి మాట వినడం లేదన్న ప్రచారం జరిగి కెరీర్‌కి ఇబ్బంద కలుగుతుందని భయపెట్టారు. ఆ సమయంలో ఎంతో మానసిక ఒత్తిడి అనుభవించా. సినిమా ఇండస్ట్రీలోకి అప్పుడే కొత్తగా రావడంతో నా పేరు చెడిపోతుందేమోననిచాలా టెన్షన్ పడ్డా".అయితే కెరీర్ గురించి ఆలోచించుకుని నేను ఆ సీన్ చేయాలా? వద్దా? అన్న సందిగ్ధంలో ఉండగా ఆ హీరో నా కంఫర్ట్‌ని ఆలోచించుకుని తానే ఆ సీన చేయనని చెప్పేశాడు. అసలు తాను అలా చెబుతాడని నేను అనుకోలేదు. అతడి మాటతో నేను ఊపిరి పీల్చుకున్నాను. హీరో ఆ నిర్ణయం తీసుకోకపోతే నేను బలవంతంగా అయినా ఆ సీన్ చేయాల్సి వచ్చేది" అని చాందిని భావోద్వేగంతో చెప్పింది. ఆ అనుభవం తర్వాత తాను ఏ సినిమా చేయడానికైనా ముందు ప్రతి సీన్ గురించి వివరంగా అడుగుతానని, షూటింగ్ సమయంలో సీన్ మార్చి చెబితే నో చెప్పేస్తానని వెల్లడించింది. ప్రేక్షకులు ఎప్పుడూ కంటెంట్‌ని చూస్తారు. కేవలం కిస్ సీన్లు, రొమాన్స్ సీన్లు ఉంటేనే సినిమా హిట్ అవుతుంది అనుకోవడం కరెక్ట్ కాదు' అని చాందిని స్టేట్‌మెంట్ ఇచ్చింది. చాందిని కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.


## ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్



ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు.జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.

## ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..

టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్".. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు.అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది.




ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు, సబ్‌స్క్రిప్షన్లు వసూలు చేయడం లేదు. మా సైట్లో అన్ని సినిమాలు ఉచితంగానే చూడొచ్చు. హీరోలకు వందల కోట్ల రూపాయలు రెమ్యునరేషన్లు ఇస్తున్నారు. విలాసవంతమైన ట్రిప్పులు నిర్వహించి వాటి భారాన్ని సామన్యులపై వేస్తారా. సినీ ఇండస్ట్రీ నష్టాలకు కారణం మేం కానే కాదు.. నిర్మాతలు, హీరోలే దీనికి కారణం. సినిమా బడ్జెట్లో ఎక్కువ శాతం హీరోల రెమ్యునరేషన్లకే వెళ్లిపోతుంది. విదేశాల్లో షూటింగుల పేరుతో బడ్జెట్‌ని విపరీతంగా పెంచేస్తున్నారు. అదే ఇండియాలో షూటింగ్ చేస్తే ఖర్చు తగ్గుతుంది. అనవసర ఖర్చు పెట్టేసి దాని రికవరీ కోసం ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టడం ఎందుకు. చావుకి భయపడని వాడు దేనికీ భయపడడు. మేం ఎక్కడున్నా భారతీయుల కోసం మరీ ముఖ్యంగా తెలుగు వాళ్ల కోసం పనిచేస్తూనే ఉంటాం" అంటూ ఐబొమ్మ పోస్ట్ పెట్టింది.

## 'గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్ కోసం 6817 కి.మీ ప్రయాణం



రాజమౌళి-మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న SSMB29 మూవీ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై ప్రపంచవ్యాప్తంగా హైప్ నెలకొంది. ఈవెంట్ కోసం ఆస్ట్రేలియాలోని పెర్త్‌కు చెందిన అభిమాని సునీల్ ఆవుల ఏకంగా 6817 కిలోమీటర్లు దాటి హైదరాబాద్ చేరుకోవడం సంచలనం సృష్టించింది. 12 గంటల విమాన ప్రయాణం చేసి రామోజీ ఫిల్మ్ సిటీలోని ఈవెంట్‌కు చేరుకున్న అతన్ని నెటిజన్లు అభినందిస్తున్నారు. కార్తికేయ కూడా "ఒక్క తెలుగోడు మాత్రమే ఫీల్ అయ్యే ఎమోషన్" అంటూ స్పందించాడు.టాలీవుడ్ మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్ దృష్టి ఇప్పుడు ఒక్క చోటే ఉంది. అదే గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్. రాజమౌళి మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న SSMB29 (వర్కింగ్ టైటిల్) సినిమా కారణంగా ఈవెంట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ మార్కెట్‌లో దుమ్ముదులిపిన రాజమౌళి ఈసారి మహేశ్‌తో కలిసి హాలీవుడ్ రేంజ్‌లో సినిమా చేస్తున్నాడన్న టాక్ నెట్టింట మార్మోగుతోంది. ఈరోజు రామోజీ ఫిల్మ్ సిటీలో సాయంత్రం జరగనున్న ఈవెంట్‌లో టైటిల్, స్పెషల్ విజువల్స్, మహేశ్ లుక్ రిలీజ్ కానుండటంతో అభిమానుల్లో భారీ ఎక్సైట్మెంట్ కనిపిస్తోంది.ఈ ఈవెంట్ కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి ఒక ఉదాహరణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరంలో ఉండే సునీల్ ఆవుల అనే మహేశ్ అభిమాని ఏకంగా 6817 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ చేరుకున్నాడు. 12 గంటల సుదీర్ఘ విమాన ప్రయాణం తర్వాత రామోజీ ఫిల్మ్ సిటీకి వచ్చిన సునీల్ తన ప్రయాణాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లను జతచేసాడు. గ్లోబల్ ఫ్యాన్ డెడికేషన్‌ను ఈ ఘటన నిరూపిస్తోంది. సునీల్ చేసిన ఈ ప్రయాణం చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. రాజమౌళి కుమారుడు కార్తికేయ కూడా దీనికి స్పందిస్తూ "ఒక్క తెలుగోడు మాత్రమే అర్థం చేసుకునే అసలైన ఎమోషన్ ఆకాశం కూడా హద్దు కాదు" అంటూ ట్వీట్ చేశాడు. తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఒక అభిమాని ఇలా విదేశం నుంచి స్పెషల్‌గా రావడం చాలా అరుదైన సంఘటనగా నెటిజన్లు భావిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఓ అభిమాని ఇలా ఖండాంతరాలు దాటి రావడం మొట్టమొదటి సారని, రాజమౌళి సినిమాలకి మాత్రమే లాంటి అరుదైన సంఘటనలు జరుగుతాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై అంచనాలు పీక్‌కి చేరాయి. మహేశ్‌బాబు లుక్ ఎలా ఉంటుందో? టైటిల్ ఏంటో?, రాజమౌళి ఏ స్థాయి విజువల్స్ చూపించబోతున్నాడో? అన్నదానికి సమాధానాలు మరికొన్ని గంటల్లోనే బయటకు రానున్నాయి. ఈ ఈవెంట్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. టైటిల్, మహేశ్ ఫస్ట్ లుక్ రివీల్ చేసిన తర్వాత ఆ వీడియోను సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తామని రాజమౌళి తాజాగా ట్వీట్ చేయడం సినీ ప్రియుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# ఉపాధ్యాయుడి కీచక చేష్టలు బహిర్గతం

- మహబూబాబాద్‌లో ఉపాధ్యాయుడి కీచక చేష్టలు బహిర్గతం - పోక్సో కేసు నమోదు

**నేటి సాక్షి మహబూబాబా ద్ (భూక్యా రవి నాయక్) నవంబర్ 15 :**మహబూబాబాద్ పట్టణంలో విద్యార్థినుల భద్రతకు సంబంధించిన ఒక ఘోర ఘటన వెలుగులోకి రావడంతో స్థానికంగా కలకలం రేగింది. విద్యా దేవాలయంగా భావించే పాఠశాలల్లో విద్యార్థులకు మానవతా విలువలు, నీతి బోధన చెయ్యాల్సిన ఉపాధ్యాయుడు తన బాధ్యతలను తుంగలో తొక్కి, చిన్నారులపై అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.

### పాఠశాలలోనే విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన

మహబూబాబాద్ పట్టణంలోని కంకరబోర్డులో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోషల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇనుగుర్తి రవి అనే ఉపాధ్యాయుడు, గత పది రోజులుగా పలు తరగతులలో చదువుతున్న విద్యార్థినీలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసింది.పాఠశాల సమయాల్లో, తరగతి గదుల్లో, కొన్నిసార్లు ఇతర ఉపాధ్యాయులు లేని సమయంలో విద్యార్థినీలను ఒంటరిగా పిలిచి అసంగత ప్రవర్తన ప్రదర్శించినట్లు ఆరోపణలు బయటపడ్డాయి.

### భయంతో నోరు మెదపని విద్యార్థినులు




సామాజిక ఒత్తిడి, భయం, అవమానభావం కారణంగా బాధిత బాలికలు ఇన్నాళ్లూ ఈ విషయాన్ని ఎవరితోనూ పంచుకోలేక మౌనంగా ఉన్నారు. ఒక బాలిక మాత్రం తట్టుకోలేక, ఈ రోజు తన తల్లికి గోప్యంగా వివరాలను చెప్పింది. ఆమె వివరాలు విన్న తల్లి తీవ్ర ఆవేదనకు గురై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు సందర్భంగా బాలిక తెలిపిన వివరాలు మరికొన్ని విద్యార్థినులు కూడా ఇలాంటి వేధింపులకు గురై ఉండొచ్చనే అనుమానాలకు దారితీశాయి.

### పోలీసుల విచారణ - పోక్సో కేసు నమోదు

బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి గారు, ఉపాధ్యాయుడైన ఇనుగుర్తి రవి పై పోక్సో (ప్రొటెక్షన్ అఫ్ చిల్డ్రన్ ఫ్రొం సెక్సువల్ ఆఫెన్సెస్ యాక్ట్) చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ప్రకటించారు.

### ఇన్స్పెక్టర్ వివరాల ప్రకారయ

ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది, ఇతర విద్యార్థుల వాంగ్మూలాలు సేకరించనున్నారు. మరికొన్ని బాలికలు కూడా ఇలాంటి వేధింపులకు గురయ్యారా అన్న దానిపై ప్రత్యేక దృష్టి సారించారు.ఆధారాల ఆధారంగా మరింత తీవ్రమైన సెక్షన్లు కూడా జతచేయబడే అవకాశముంది.

### తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం


ఘటన వెలుగులోకి రావడంతో పాఠశాల వద్ద తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారుల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తారు. ఉపాధ్యాయునిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో సీసీ కెమెరాలు, పర్యవేక్షణ వ్యవస్థలు మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### సామాజిక వర్గాల స్పందన

ఈ ఘటనపై మహిళా సంఘాలు, బాలల సంక్షేమ సంస్థలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులకు నిలువరించే విధంగా వ్యవస్థ మరింత కఠినంగా వ్యవహరించాలి అని డిమాండ్ చేశాయి.

# వినూత్న సందేశాత్మక ప్రేమ కథ చిత్రం ప్రేమిస్తున్నా

- హీరోయిన్ ప్రీతి నేహ అద్భుత నటనను ఆదరించండి
- చిత్రాన్ని తిలకించండి -తిరుపతి హీరోయిన్ ను ప్రోత్సహించండి
- హీరోయిన్ ప్రీతి నేహా తండ్రి కొట్టే శివకుమార్




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, నవంబర్ 15:** తిరుపతికి చెందిన ప్రీతి నేహా హీరోయిన్ గా తొలిసారి నటించిన" ప్రేమిస్తున్నా, చిత్రాన్ని ఆదరించి తగిన ప్రోత్సాహం అందించాలని తిరుపతి జిల్లా ప్రజలకు హీరోయిన్ తండ్రి కొట్టే శివకుమార్ విజ్ఞప్తి చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీటీడీ ఫారెస్ట్ కాంట్రాక్టర్ గా పని చేస్తున్న తాను 20 సంవత్సరములుగా తిరుపతి సుందరీకరణలో భాగస్వాములై స్వామివారికి భక్తులకు అదేవిధంగా తిరుపతి ప్రజలకు సేవ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తన కుమార్తె ప్రీతినేహ బెంగళూరులో బిబిఎ చదువుతూ ఉండగా ఆమె చురుకుతనం ,అందం చూసి తొలిసారిగా ప్రేమిస్తున్నా చిత్రంలో హీరోయిన్ గా అవకాశం దక్కిందని వివరించారు. ఇప్పటికే 96చిత్రాలలో బాల నటునిగా నటించిన హీరో సాత్విక్ వర్మ తొలిసారిగా హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో తన కుమార్తెకు కూడా తొలిసారిఅవకాశం రావడం అదృష్టంగా భావిసు_న్నామన్నారు. తొలి చిత్రంలో నే తన అద్భుత నటన ప్రదర్శించడంతో మరో రెండు సినిమాలకు హీరోయిన్ గా అవకాశం దక్కిందన్నారు. తిరుపతి గ్రూప్ థియేటర్ శ్రీనివాసతేజ లో ప్రదర్శిస్తున్న ఈ చిత్రాన్ని తిలకించి తన కుమార్తెను ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రేక్షకులు ఆదరించాలని ఆయన కోరారు. చిత్రాన్ని తిలకించిన ప్రతి ఒక్కరు ఏడుస్తూ తమ భావోద్వేగాన్ని పంచే విధంగా చిత్రాన్ని తీయడం జరిగిందన్నారు. గీతం స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, లు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మానవ సంబంధాలు మృగ్యమై తాత్కాలిక శారీరక వాంఛతో ప్రేమలో పడి పెడదోవ పడుతున్న యువతను చైతన్యం చేసే విధంగా ప్రేమిస్తున్న చిత్రం వినూత్న సందేశాన్ని ఇస్తూ చిత్రీకరించడం జరిగిందన్నారు. వినూత్న ప్రేమ కథ చిత్రాన్ని ఆదరించి తిరుపతి హీరోయిన్ ప్రీతి నేహను ఆదరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కొట్టే శివకుమార్ మిత్ర బృందం ఊరు బిండి మునిశేఖర్, ఎల్ సుబ్రహ్మణ్యం చౌదరి, కామసాని నరసింహారెడ్డి, విజయ శేఖర్ , రామకృష్ణ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



- కమ్మపల్లి ప్రభుత్వ పాఠశాల గిరిజన విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం** :మండలం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభ్యసిస్తున్న ముగ్గురు గిరిజన బాల,బాలికలకు ఉచిత సైకిళ్లను ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ శ్రీ చినబాబు చేతుల మీదుగా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల గారి సౌజన్యంతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి పాఠశాలకు నడిచి వచ్చే విద్యార్థులకు సైకిళ్లు గొప్ప సహాయంగా నిలుస్తాయని విద్య అందరికీ చేరేలా దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని, ఇలాంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రతిరోజూ బడికి హాజరై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గర్వకారణం కావాలని సూచించారు.అలాగే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణలు దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొంటూ, విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.. చినబాబు ద్వారా అందిన ఈ సహాయానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శభాపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అపోలో యూనివర్శిటీలో "ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్"




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, నవంబర్ 15:** పర్యావరణ పరిరక్షణకు, క్యాంపస్‌లో పచ్చదనం పెంపొందించేందుకు ది అపోలో యూనివర్శిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్" కార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు, ఈకో క్లబ్ సంయుక్తంగా ఘనంగా నిర్వహించాయి. యూనివర్శిటీ క్యాంపస్‌లోని వివిధ బ్లాక్ ఆవరణంలోని గ్రీన్ జోన్‌లో పెద్ద సంఖ్యలో రోజా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు మొక్కలు నాటుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన వీసీ వినోద్ భట్ "ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలి. చెట్లు నాటడం మాత్రమే కాదు, వాటిని పెంచడమే అసలైన బాధ్యత. పచ్చదనం పెరగడం వల్ల క్యాంపస్‌లో ఆహ్లాదకర వాతావరణం, ఆరోగ్యకరమైన పరిసరాలు ఏర్పడతాయి" అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ఒక రోజు కార్యక్రమం కాకుండా, నిరంతర ప్రయత్నం కావాలని, అందులో విద్యార్థులే కీలక పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డాక్టర్ ఎస్. హేమాద్రి రెడ్డి, గాయత్రి, స్టూడెంట్స్ ఎఫైర్ కోఆర్డినేటర్ డాక్టర్ షానీ, ఈకో క్లబ్ సభ్యులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, నాన్-టిచింగ్ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 17,న మరికల్ లో రుద్రాభిషేకం లక్షదీపార్చన కార్యక్రమం

### దేవాలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ జగదీశ్వర్....



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 15 :** పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో స్థానిక జలలింగేశ్వర ఆలయంలో పవిత్రమైన కార్తీక మాసం చివరి సోమవారం రోజున (17వ తేదీ) సాయంత్రం ఏడు గంటలకు రుద్రాభిషేకం లక్షదీపార్చన కార్యక్రమం ఉంటుంది కాబట్టి హిందూ బంధువులు పెద్ద ఎత్తున ఈ లక్షదీపార్చన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని దేవాలయ కమిటీ సభ్యులు మరికల్ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ తెలిపారు. తదనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేస్తున్నాం శివ స్వాములు అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.దేవాలయ కమిటీ పాల్గొనదల్చిన భక్తులు ఈ క్రింది నెంబర్లకు జి జగదీశ్వర్ 9985146088, బసవరాజు 9985145656,శివప్రసాద్ 9985296748,శివకుమార్ 9441704346 సంప్రదించగలరు.

# మిత్ర ఇండస్ట్రీస్ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్



**నేటి సాక్షి,నారాయణపేట,నవంబర్ 15 :** నారాయణపేట మండలంలో ని కోటకొండ గ్రామంలో మిత్ర ఇండస్ట్రీస్ ను పరిశీలించారు నారాయణపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, పూర్తిస్థాయిలో వసతులు ఉన్నాయా రైతుల కు సౌకర్యాలు ఉన్నాయా అని మిత్ర ఇండస్ట్రీస్ యజమాని పీర్ మైనుద్దీన్ దగ్గర పూర్తిస్థాయిలో ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు, అనంతరం మిత్ర ఇండస్ట్రీస్ కు సంబంధించిన డాక్యుమెంట్లను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు . డిఎంఓ ,డీఎస్ఓ జిల్లా అధికారులు ఉన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్



**నేటి సాక్షి మహబూబాబా ద్ (భూక్యా రవి నాయక్) నవంబర్ 15 :** నరసింహులపేట: కార్తీక మాస ఉత్పన్న ఏకాదశి సందర్భంగా నరసింహులపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ గారు దేవాలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. అర్చక స్వాముల ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలు, హారతుల్లో పాల్గొన్న ఆయన, ప్రాంత ప్రజల శ్రీవృద్ధి, శాంతి, అభివృద్ధి కోసం స్వామివారి ఆశీస్సులు కోరుకున్నారు.కార్యక్రమానికి భారీగా భక్తులు హాజరై దర్శన తీసుకున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# శ్రీ ఛాయా మార్తాండ శనీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రృత్తంగా శని నివారణ, శాంతి హెూమం, గణపతి హెూమం, నవగ్రహ శాంతి నివారణ హెూమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హెూమం, నవగ్రహ దోష నివారణ హెూమం, గణపతి హెూమం, చండీ హెూమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న..

**పేట అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 15 :** నారాయణపేట ఎమ్మెల్యే డా,, చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ గారితో కలిసి నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుదర్శన్, హౌసింగ్ ఏఈ శ్వేత, ఏఎంసీ వైస్ చైర్మన్ హన్మంతు, ఆర్టిఏ మెంబెర్ పోషల్ రాజేష్, ఏఎంసి డైరెక్టర్ బోయ శరణప్ప, మండల నాయకులు గౌస్, రాజీ రెడ్డి, గ్రామ నాయకులు కన్కి రెడ్డి, అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధర్నాకు మద్దతుగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



**నేటి సాక్షి :** ఈ రోజు ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులపై విధిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా రైతుల ధర్నాకు మద్దతుగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు పాల్గోన్నారు ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు మాట్లాడుతూ..పత్తి కొనుగోళ్లలో అధిక తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడాన్ని తక్షణమే ఆపాలి. రైతులకు ఊరికొయ్యల మారిన కపస్ కిసాన్ యాప్ ను రద్దు పరచాలి ఎకరాకు 12క్వింటాళ్లు కొనుగోలు చేయాలి అధిక వర్షాల వలన తేమ శాతాన్ని 12% నుండి 20% వరకు పెంచాలి అధిక వర్షాల కారణంగా నష్టపోయిన పత్తిరైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలి పత్తి రైతులపై విధిస్తున్న అన్ని రకాల ఆంక్షలను తక్షణమే ఎత్తివేసి, వారికి న్యాయమైన ధర, సకాలంలో కొనుగోలు జరిగేలా చూడాలి అని ఎమ్మెల్యే గారు డిమాండ్ చేసారు

# చదువుల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి

- **పేట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజ్.....**



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 15 :** నారాయణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థుల హాజరు శాతము ఎఫ్ ఆర్ ఎస్ గురించి పదో తరగతి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులకు సంబంధించినటువంటి సిలబస్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది. పాఠశాల మధ్యాహ్న భోజనము పరిశీలించడం జరిగింది పదో తరగతి సమ్మేటివ్ అసెస్మెంట్ జాబ్ పత్రాలను పరిశీలించి పలు సూచనలను తెలియజేశారు పదో తరగతిలో ప్రతి విద్యార్థి స్లిప్ టెస్ట్ రాయవలెను స్పెషల్ క్లాసులు అన్ని పాఠశాలల్లో ఉదయము ఎనిమిది గంటలకు ప్రత్యేక తరగతుల నిర్వహణ మరియు సాయంత్రము స్పెషల్ టేస్ట్ నిర్వహించాలి ఉపాధ్యాయులు వెంటనే స్పెషల్ టెస్టును మూల్యాంకనం చేసి విద్యార్థులకు వాటిలోని తప్పులను తెలియచేయాలి అని తెలియజేశారు మరియు ప్రాథమిక పాఠశాల జాజాపూర్ గ్రంథాలయమ-ును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ శ్రీ రాజేంద్రకుమార్ మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ అధికారి యాదవ్ శెట్టి మరియు మధుసూదన్ రావు హెచ్ భాను ప్రకాష్ నిర్మల లక్ష్మణ్ శిరీష ప్రతాప్ మంగళ రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎస్పీ ఫిర్యాదుకు స్పందన

- **తీలేరు-మరికల్ ప్రధాన రోడ్డుపై ఉన్న బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు....**
- **పేట ఎస్పీ డాక్టర్ వినీత్**




**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 15 :** డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో మరికల్ మండలం తీలేరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి జిల్లా ఎస్పీ గారికి ఫోన్ ద్వారా తీలేరు నుంచి మరికల్ ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు, లేకపోవడంతో, ముఖ్యంగా రాత్రివేళల్లో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాబట్టి బారికేడ్లపై రేడియం స్టిక్కర్లు వేయించాలని ఎస్పీ గారికి వినతి చేశారు. ఈ ఫిర్యాదును అత్యంత ప్రాముఖ్యంగా తీసుకున్న జిల్లా ఎస్పీ గారు సంబంధిత పోలీసు సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ చేసి, రోడ్డుపై ఉన్న బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు తక్షణమే అమర్చేలా చర్యలు తీసుకున్నారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి సూచనలు ఎంతో ఉపయోగకరమని, డయల్ యువర్ ఎస్పీ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును గౌరవించి తక్షణమే స్పందిస్తామని ఎస్పీ తెలిపారు.

# విద్యతోనే సందపద సాధ్యం-అపోలో వర్శిటీ వీసీ డా. హెచ్. వినోద్ భట్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, నవంబర్ 15:** అపోలో యూనివర్సిటీలోని క్విజ్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ప్రసంగిస్తూ "విద్యతోనే సంపద సాధ్యం. నాణ్యమైన విద్య దేశ అభివృద్ధికి పునాది. మౌలానా ఆజాద్ దూరదృష్టి భారత విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసింది. ఆయన విద్యాశాఖ మంత్రి అయినప్పుడు దేశంలో కేవలం 20 యూనివర్సిటీలు మాత్రమే ఉండగా, నేడు ఆ సంఖ్య 1500 దాటింది. అమెరికాలో 80శాతం మంది విద్యార్థులు యూనివర్సిటీలకు చేరుతుండగా, మన దేశంలో ఇది ఇంకా 30శాతమే. అందరికీ ఉన్నత విద్య అందుబాటులోకి రావడానికి అవకాశాలు మరింత విస్తరించాలి" అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జాతీయ విద్యా దినోత్సవ క్విజ్ పోటీ నిర్వహించారు.

**ఘనంగా జనజాతియా గౌరవ దివస్ వేడుక**

అపోలో యూనివర్సిటీలోని ఈవెంట్ మేనేజ్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో జనజాతియా గౌరవ దివస్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఖాన్ద్ ఉద్యమ నాయకుడు, ప్రముఖ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బీర్‌సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి డాక్టర్ హెచ్. వినోద్ భట్ బీర్‌సా ముండా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, గిరిజనుల హక్కులు, వీరత్వం, దేశభక్తిని గుర్తుచేశారు. "ఎన్‌ఎంబిసి సహకారంతో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 90 మంది గిరిజన విద్యార్థులు అపోలో యూనివర్సిటీలో చదువుతున్నారు. వారికి గౌరవప్రదమైన వసతి, ఉత్తమ విద్యా వాతావరణం అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సేతురామ సుబ్బయ్య, డీన్ డా. రామయ్య ఇటుమల్ల, స్టూడెంట్స్ ఎఫైర్స్ కోఆర్డినేటర్ డా. షానీ, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు ఆన్‌వేష పాల్, రాకేష్ కుమార్ యాదవ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీకేస్ ఉపాధ్యక్షులుగా డొనికెన రామన్న ఏకగ్రీవ ఎన్నిక

- **మహబూబాబాద్ జిల్లా కేజీకేస్ ఉపాధ్యక్షులుగా డొనికెన రామన్న ఏకగ్రీవ ఎన్నిక**

**నేటి సాక్షి మహబూబాబా ద్ (భూక్యా రవి నాయక్) నవంబర్ 15:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కిరాణా వర్తక ఫంక్షన్ హాల్‌లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభలో, రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం.వి. రమణ, కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన జిల్లాకమిటీని ఘనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు : యమగాని వెంకన్న ప్రధాన కార్యదర్శి : గౌని వెంకన్న ఉపాధ్యక్షుడు : డొనికెన రామన్న (ఏకగ్రీవ ఎన్నిక) రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ మాట్లాడుతూకల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రతి సొసైటీకి భూసంపత్తి కేటాయింపు, పెండింగ్ ఎక్స్గ్రేషియ విడుదల, 500 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు, మోటార్ బైక్స్, 50 ఏళ్లు నిండిన కార్మికులకు పెన్షన్, సబ్సిడీ రుణాలు వంటి హక్కులను సాధించేందుకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కొత్త ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డొనికెన రామన్న గారు మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలుపుతూ, కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం అహర్నిశలు కష్టపడతానని, ఐక్యతే శక్తి అనే నమ్మకంతో సంఘ బలోపేతానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గునిగంటి మోహన్, చిర్ర సతీష్ గౌడ్, డొనికెన జంపన్న, దయాకర్, సీతారాములు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
16 నవంబర్ 2025


# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమం




- డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత, అలాగే అభివృద్ధిలో యువత భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.అన్నపూర్ణ శారద వహించారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయం ప్రజల భాగస్వామ్యంపై ఆధారపడి ఉంటుంది. స్వచ్ఛ ఆంధ్ర అనేది కేవలం ఒక నినాదం కాదు, అది ఒక జీవన విధానం. ప్రతి ఒక్క విద్యార్థి తమ పరిసరాలను, మనసును పరిశుభ్రంగా ఉంచుకుంటేనే స్వర్ణ ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుంది. యువతరం తమ శక్తిని సామాజిక అభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణం వైపు మళ్లించాలి," అని చెప్పారు. విద్యార్థులు రాష్ట్ర పరిశుభ్రత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. 'స్వర్ణ ఆంధ్ర: సాంకేతికత, వ్యవసాయ రంగాలలో యువత పాత్ర' అనే అంశంపై నిపుణులు, విద్యార్థులు చురుకుగా చర్చించారు.కార్యక్రమం అనంతరం, విద్యార్థులు, అధ్యాపకులు కలిసి కళాశాల ప్రాంగణం, సమీపంలోని వీధులలో శ్రమదానం చేసి, పరిశుభ్రత ఆవశ్యకతను ఆచరణలో చూపారు.ప్రిన్సిపాల్ ఉపన్యాసంలో మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచడానికి ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో కూడా ఇటువంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేత్ర బృందం మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ప్రజలందరిపై గోవిందుడి అనుగ్రహం ఉండాలి: కేఎల్ ఆర్

- శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్న లక్ష్మారెడ్డి
- అమీర్ పేట గ్రామస్తులు కేఎల్ఆర్ కి ఘన స్వాగతం పలికారు



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్ పేట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్తీకమాస శనివారం ఏడుకొండలవాడిని దర్శించుకోవటం అదృష్టమన్నారు. స్వామివారి అనుగ్రహం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సహా కాంగ్రెస్ నాయకులు కెఎల్ఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య సత్తినేని వెంకట్ రామ్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కందుకూరు మండలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగ రెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు, కందుకూరు మండలం, మహేశ్వరం గ్రామీణ పట్టణ అధ్యక్షులు లాజర్,మరియు మహేశ్వరం నియోజ కవర్గం లో వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,అమీర్‌పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , అమీర్‌పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు హైతాబాద్ రాజేందర్ ,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# తెలంగాణ 'గృహజ్యోతి' గోల్ మాల్.!

- కల్లూరు గ్రామంలో 32 రోజుల 'బిల్లింగ్ దోపిడీ దందా' వెలుగులోకి
- సామాన్యుల జేబుకు కత్తెర
- ఉచిత విద్యుత్ వాగ్దానం.. 200 యూనిట్ల జీరో బిల్ ఎక్కడా.?
- 32 రోజుల సైకిల్ ట్రిక్..స్లాబ్ ఛార్జ్‌లతో రూ.500 అదనం
- ఇది డేటా ఎర్రరా.? లేదా ఉద్దేశపూర్వక ఆలస్యమా.?
- లాభం ఎవరికి? నష్టం ఎవరికి.? రూ.1,775 కోట్ల ఆదా కలలోనే.!

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణలో 'గృహజ్యోతి' పథకం కింద సాగుతోన్న 'బిల్లింగ్ దందా'..కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో వెలుగులోకి వచ్చింది.! 'గృహజ్యోతి' పథకం పేరుతో సాగుతున్న 'బిల్లింగ్ బండారం' రాష్ట్రవ్యాప్త చర్చనీయాంశంగా మారింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని ప్రకటించిన ప్రభుత్వం... 32 రోజులకోసారి బిల్లు కొట్టి, అర్హులైన బిపిఎల్ కుటుంబాల నుంచి నెలకు రూ.200-500 వసూలు చేస్తూ డిస్కామ్‌లు 'స్లాబ్ ట్రిక్'తో ఆదాయం పెంచుకుంటున్నాయి. ఇది కేవలం డేటా లోపమా.? లేక ప్రభుత్వ సైలెంట్ ఆమోదంతో జరుగుతున్న దోపిడీనా? అన్నదానిపై 'నేటిసాక్షి' అందిస్తోన్న పూర్తి రిపోర్ట్.!

### 'గృహజ్యోతి' పథకం ఉద్దేశ్యం.!

తెలంగాణ కాంగ్రెస్ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో 'గృహ జ్యోతి' పేరుతో ప్రకటించిన ఉచిత విద్యుత్ పథకం 2024 మార్చి 1 నుంచి అమలులోకి వచ్చింది. వైట్ రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్ ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.


SC No. 22804-00761
USC No. 17187820
Name: SANDHYA GUMPULA
Addr: D.No. 1-28
KALLUR
Cat:1-B(2) Domestic Ph:1
Contracted Load: 2.0 KW
Meter No: 80007577(IRDA) MF: 1
STR Code: 22804-SS-0013
Pole No: A22/1
Date Sts Reading
Present KWH 02/11/25 01 3540
Previous KWH 01/10/25 01 3330
KWH Units: 210 Days: 32
BILLED UNITS: 210
Average Month Units: 203.44
Recorded MD 1.18 KW
Energy Charges 1076.20
Fixed Charges 20.00
Customer Charges 100.00

SC No. 22804-00277
USC No. 11974?50
Name: VANTHAGAPULA SHEKHAR
Addr: D.No.
Cat:1-B(2) Domestic Ph:1
Contracted Load: 2.0 KW
Meter No: 04395988(IRDA) MF: 1
STR Code 22804-SS-0013
Pole No: A-21
Date Sts Reading
Present KWH 02/11/25 01 11306
Previous KWH 01/10/25 01 11086
KWH Units: 221 Days: 32
BILLED UNITS: 221
Average Month Units: 214.09
Recorded MD 0.00 KW
Energy Charges 1160.90
Fixed Charges 20.00
Customer Charges 100.00

ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా 5.11 కోట్ల కుటుంబాలకు జీరో బిల్లులు జారీ అయినట్టు అధికారులు చెబుతున్నారు. కానీ..గ్రామాలు..పట్టణాలు.. మున్సిపల్ పరిధిలోని పేదలకు ఈ హామీ కేవలం కాగితంపైనే ఉంది. ఆధార్-కస్టమర్ ఐడి లింక్ లేకపోవడం, ప్రజా పాలన అప్లికేషన్లలో డేటా ఎంట్రీ తప్పులు..ఇవన్నీ సామాన్యుల జేబును ఖాళీ చేస్తున్నాయి.!

### 32 రోజుల బిల్లింగ్ ట్రిక్-సాంకేతికత కాదు, ఆర్థిక దందా

సాధారణంగా విద్యుత్ బిల్లింగ్ 30 రోజుల సైకిల్‌లో జరగాలి. కానీ.. మీటర్ రీడర్లు 29 నుంచి 32 రోజులకోసారి..ఆ తర్వాత రీడింగ్ తీస్తున్నారు. ఫలితం.? 0-50 యూనిట్ల స్లాబ్‌లో ఉండాల్సిన వినియోగం 51-100 స్లాబ్‌కు చేరి, రూ.2.60 నుంచి రూ.4.30 వరకు యూనిట్ ఛార్జ్ పడుతోంది. ఒక్కో ఇంటికి నెలకు రూ.200-500 అదనం భారం పడుతోంది. టిఎస్ఎస్పిడిసిఎల్ అధికారులు 'సైకిల్ డిలే సహజం' అని సాకులు చెబుతున్నా, బిఆర్ఎస్ నాయకులు 'ఇది ప్రభుత్వం రోల్‌బ్యాక్ పాలసీ' అని ఆరోపిస్తున్నారు.

### తప్పు ఎవరిది.? మీటర్ రీడర్ నుంచి ప్రభుత్వ పెద్దలవరకు బాధ్యతల గందరగోళం

మీటర్ రీడర్ కేవలం వినియోగం రికార్డ్ చేస్తాడు. బిల్ జనరేషన్ డిస్కామ్ సర్వర్‌లో జరుగుతుంది. 'గృహ జ్యోతి' అర్హత ఆధార్ లింక్, రేషన్ కార్డు వెరిఫికేషన్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రజా పాలన పోర్టల్‌లో 2.5 లక్షల అప్లికేషన్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల మోడల్ కోడ్, సిబ్బంది కొరత..ఇవన్నీ ఆలస్యానికి కారణాలుగా చెబుతున్నారు. కానీ ఫీల్డ్ లెవల్‌లో ఎఇలు, డిఇలు 'పైనుంచి ఆర్డర్ లేదు' అని చేతులు ఎత్తేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తోంది కానీ అమలు డిస్కామ్‌ల చేతుల్లోనే ఉంది.

### లాభ-నష్ట లెక్క-డిస్కామ్ ఖజానాకు రూ.కోట్లు.. ప్రజలకు రూ.లక్షల భారం

అర్హులు జీరో బిల్ పొందకపోతే డిస్కామ్‌లకు అదనపు రెవెన్యూ. ఒక్కో ఇంటికి రూ.1,500-2,000 సంవత్సరం అదనం వస్తే, రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల బిపిఎల్ కుటుంబాలకు రూ.1,775 కోట్ల ఆదా కావాల్సినవి... ఇప్పుడు డిస్కామ్ ఖాతాలోకి వెళ్తున్నాయి. ప్రభుత్వం సబ్సిడీ ఖర్చు తగ్గినా, ఎన్నికల వాగ్దానం గాలికొదిలినట్టు అయింది. పేదింటి వినియోగదారులు ఒక్కో ఇల్లు నెలకు రూ.300 సగటున చెల్లిస్తోంది %-% ఇది రైతు రోజుకూలీ కంటే ఎక్కువ.

### పరిష్కార మార్గం-1912 హెల్ప్‌లైన్ నుంచి రిటర్న్ ఫైలింగ్ వరకు

'గృహజ్యోతి' వినియోగదారులు టిఎస్ఎస్పిడిసిఎల్ హెల్ప్‌లైన్ 1912కి కాల్ చేసి, బిల్ రసీదు, రేషన్ కార్డు, ఆధార్‌తో స్థానిక ఎఇ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు. ఆన్‌లైన్‌లో tgsouthernpower.org లో 'గ్రీవెన్స్ రిజిస్టర్' ఆప్షన్ ఉంది. పెండింగ్ అరియర్స్‌కు రీఫండ్ కోసం రసీదు సమర్పించాలి. ప్రభుత్వం డేటా ఆడిట్, ఆటోమేటెడ్ లింకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే 'గృహ జ్యోతి' కేవలం ఎన్నికల గీతంగానే మిగిలిపోతుంది.!

# శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు

- పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని అమీర్ పేట గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అందరికి మంచి జరగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# గుర్తుతెలియని మృతదేహం



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 15 :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పక్ పల్లి గ్రామ శివారులో శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని శవం గుర్తించడం జరిగింది. ప్రాథమిక పరిశీలనలో, మృతుని వయస్సు 30 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చని, మరణించి సుమారు 10 నుండి 15 రోజులు అయి ఉండవచ్చని అంచనా. మృతుని శరీరంపై ఎటువంటి గుర్తింపు వస్తువులు లేదా ఆధారాలు లభించకపోవడంతో, మృతుని వివరాలు తెలియరాలేదు. దీనికి సంబంధించి సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులను సంప్రదించాలని పేట రూరల్ ఎస్సై రాముడు తెలిపారు.శవం గుర్తింపు, మరణానికి గల కారణాలపై విచారణ నారాయణపేట రూరల్ పోలీసులు కొనసాగిస్తున్నారు.

# హలో మాల ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

### రాజ్యాంగ హక్కుల సాధన సభ



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** నవంబర్ 26 న ఢిల్లీ లోని పార్లమెంట్ స్ట్రీట్ జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం.రాజ్యాంగ హక్కుల సాధన సభకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద (తహసీల్ చౌరస్తా ) వద్ద విజయవంతంగా ఆవిష్కరణ చేయడం జరిగినదిఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి ఆసాది పురుషోత్తం, జిల్లా అధ్యక్షులు పొనగంటి రాజయ్య,రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, చెనల్ల సుమన్, జవ్వాజి శంకర్, ఎలామాద్రి కిషోర్,కారం ఇంద్రయ్య, దాసరి బాబు, పూలేరి రాము, బైండ్ల రవి, దోస గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ మురళీ మోహన్కు ఘన సన్మానం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా నూతనంగా నియమితులైన ఎన్.మురళీమోహన్( చిన్న బాబు) ను పలువురు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. శనివారం ఉదయం కమ్మపల్లి లోని ఆయన స్వగృహం నందు అనుపల్లి పంచాయతీకి చెందిన టిడిపి యువత కలసి దుశ్యాలువులతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పంతల వెంకటేష్ నాయుడు, ఆకా. దేవరాజులు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బండి రమణారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, పంతుల చిట్టిబాబు, బండి లీలా ప్రకాష్ రెడ్డి, కే నరసింహారెడ్డి, కే మధుసూదన్ రెడ్డి, బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగు వారి నూతన గృహ ప్రవేశం హాజరైన హాజర్ అతిథులు



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలోని మెరుగు మమత సంతోష్ గౌడ్ శనివారం నూతన గృహ ప్రవేశ మహోత్సవం కార్యక్రమానికి మాజీ ఉపసర్పంచ్ బూర వెంకటేష్ తేర్ల సంతోష్ సీనియర్ జర్నలిస్టు బుర్ర రాజ కోటి గౌడ్ కాంగ్రెస్ నాయకులు దొంగల ప్రదీప్ ప్రదీప్ సందెవేని ఐలయ్య బుర్ర లక్ష్మి రాజము బుర్ర శ్రీనివాస్ పొన్నం శ్రీనివాసు పొన్నం మహేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఆధారాలు లేని ఆరోపణలు మానుకోవడం మంచిది

**కళ్యాణ్ భరత్**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 15 :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధారాలు లేని ఆరోపణలు మానుకోవడం మంచిదని రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా అటవీ భూములను పెదిరెడ్డి రామచంద్రారెడ్డి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆక్రమించారని అసత్య ఆరోపణలు చేయటం మంచిది కాదన్నారు గతంలోనూ పవన్ కళ్యాణ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎర్రచందనం తరలిస్తున్నారని చౌకబారు ఆరోపణలు చేశారన్నారు అయితే ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి నిరూపించమని సవాల్ చేస్తే అప్పట్లో పారిపోయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళంపేట భూములను 2001లో కొనుగోలు చేశారని అవి న్యాయబద్ధంగా వారు కొనుగోలు చేసినవేనని సాక్షాత్తు పిసిసిఎఫ్ చలపతిరావు మీడియా సమావేశంలో తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు ఆ భూములకు సంబంధించిన రికార్డులు సైతం ఆన్లైన్లో ఉన్నాయని అనుమానం ఉన్నవారు చూసుకోవచ్చు అని అన్నారు వైఎస్ఆర్సిపి చేస్తున్న మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేయకూడదని ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు ఇదే తరుణంలో సుగాలి ప్రీతి కేసు రెఫరండంగా చేసుకొని పవన్ కళ్యాణ్ ఎన్నికలకు వెళ్లారని అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కాలం కావాల్సినప్పటికీ ఆ కేసు విషయం ఏమి చేశారని ప్రశ్నించారు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొలకలచెరువులో కల్తీ మద్యం జరుగుతుంటే ఎందుకు నోరు మెదపలేదని అన్నారు హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఆవు మాంసాన్ని విక్రయిస్తున్న వారి మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు ఇదే నేపథ్యంలో నాడు పవన్ కళ్యాణ్ ఆంధ్ర భావన ఎలాగో లేదు కనీసం కులభావంతో అయినా నన్ను గెలిపించండి అని కాపులను కోరారని మరి అధికారంలోకి వచ్చాక కాపులకు ఎంత మాత్రం న్యాయం చేశారు తెలపాలని అన్నారు అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఆధారాలు లేని ఆరోపణలు చేయటం కన్నా ప్రజలకు మంచి చేసే కార్యక్రమాల మీద దృష్టి పెడితే బాగుంటాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర విద్యార్థి నాయకుడు మల్లికార్జున చంద్ర సనావుల్లా భావజాన్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్లలో గుండెపోటుతో యువకుడి మృతి



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్లలో గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని కలిగించింది. ఇటీవలి కాలంలో ఉన్నచోటే కుప్పకూలి మరణించే ఘటనలు పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. శుక్రవారం అర్ధరాత్రి కోరుట్ల పోచమ్మవాడకు చెందిన పిల్లి రాజు (34) ఇంట్లో బాత్రూం కోసం వెళ్లి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే స్థానిక ఆసుపత్రికి తరలించినా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతునికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉండగా, రాజు ఆకస్మిక మరణంతో ప్రాంతంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. స్థానికులు కుటుంబానికి సాంత్వన తెలిపారు.

# మహబూబాబాద్ వైద్యం వికటించి కాడెద్దు మృతి!



**నేటి సాక్షి మహబూబాబా ద్(భూక్యా రవి నాయక్) నవంబర్ 15 :** నర్సింహులపేట మండలం కౌసల్యాదేవిపల్లి రూప్లతండాకు చెందిన రైతు బానోత్ శ్రీను తెలిపిన వివరాల ప్రకారంఅనారోగ్యంతో ఉన్న తన కాడెద్దుకు గ్రామీణ సంచార పశువైద్యశాలకు (1962) సమాచారం ఇవ్వగా, వచ్చిన వైద్య సిబ్బంది ఇంజక్షన్ ఇవ్వగానే కొద్ది సేపటికే ఎద్దు మృతిచెందింది. వైద్యచర్యలో నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు నష్టాన్ని పరిగణలోకి తీసుకుని, విషయం పై సంబంధిత పశువైద్యశాఖ అధికారులు తక్షణ విచారణ చేసి బాధ్యత వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని, రైతుకు నష్టపరిహారం కల్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 15 :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు కళాశాల తరగతి గదులు ప్రాంగణంలో పరిశుభ్రం చేశారు తర్వాత కళాశాలలో పరిశుభ్రత వ్యక్తిగత సహజ పరిశుభ్రతను ప్రోత్సహించడం పారిశుధ్యాన్ని నిర్ధారించడం బహిరంగ మలవిసర్జన పై అవగాహన పర్యావరణ పరిరక్షణ ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించడం గురించి డాక్టర్ పావులూరి మురళి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జయ ప్రకాష్ ఎన్సిసి కోఆర్డినేటర్ బాలాజీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# నేటి సాక్షి కథనానికి బిఎస్ఎన్ఎల్ స్పందన



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ) :** భారత్ సంచార నిగం లిమిటెడ్ కరీంనగర్ డీజీఎం పొన్నం అజయ్ కుమార్ గౌడ్ గన్నేరువరం బిఎస్ఎన్ఎల్ టవర్ పరిశీలించారు 2జి నుండి త్వరలో 3జి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు త్వరలోనే 4 జి శనివారం నాడు బిఎస్ఎన్ఎల్ టవర్ ను పరిశీలించారు కరీంనగర్ డీజీఎం పొన్నం అజయ్ కుమార్ గౌడ్ కరీంనగర్ డి ఈ ఈ, శేఖర్ రెడ్డి శేఖర్ టెలికాం సిబ్బంది పాల్గొన్నారు

# మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ విస్తృత పర్యటన



- **జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయంపై ఆనందోత్సవాలు**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తొలుత ఉదయమే కార్యాలయానికి చేరుకున్న కిచ్చెన్న... ప్రజాసమస్యలు, పార్టీ సంస్థగత ఎన్నికలు, జూబ్లీహిల్స్ విజయంపై హస్తం నేతలతో చర్చించారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన నాయకులనుఎండి అభినందించారు. అనంతరం మహేశ్వరం మండలం ఎండి తండాలో గ్రామపంచాయతీ బిల్డింగ్ కు భూమి పూజ చేశారు. అమీర్ పేటలో కొలువై ఉన్న విశిష్ట దేవాలయం శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మో త్సవాల్లో పాల్గొని దేవాధీదేవుడికి పూజలు చేశారు. ఇమామ్ గూడ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ కార్యకర్త వివాహానికి హాజరయ్యారు. సాగర్ హైవే రాగన్నగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ హాస్పటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. గుర్రంగూడలో కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రం లక్ష్మారెడ్డి గుండెపోటుతో మరణించటంతో నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తర్వాత అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని... కార్యాలయానికి చేరుకుని త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలపై నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. కేఎల్ఆర్ వెంట కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. బండెనక బండి బయలుదేరటంతో కాన్వాయ్ అదిరిపోయింది.

# చిన్నారుల కన్నీళ్లను తుడిచిన సుమన్ టీవీ వీడియో

- **బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేవెళ్ళ స్థానికులు, చేవెళ్ళ మీడియా ద్వారా చిన్నారులకు సహాయం**



**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుష ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు "చేవెళ్ల న్యూస్" వాట్సాప్ గ్రూపులో సుమన్ టీవీ వీడియో చూసి చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ. 2లక్షల ఆర్థిక సహాయం అందించారు. అలాగే చేవెళ్ల ప్రజలందరూ కూడా మీడియా రిపోర్టర్లు ముందుకు వచ్చి మీ సేవా కార్యక్రమం చేశారు. గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని "చేవెళ్ల న్యూస్" గ్రూప్ తరఫున పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వారి తరఫున కార్తీక్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మోదీ చిత్రపటం తొలగింపు- బడంగ్‌పేట్‌లో అలజడి!



- **కమిషనర్ వ్యవహారం పూర్తిగా వివక్షపూరితం - బీజేపీ గగ్గోలు**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని కమిషనర్ తొలగించడం, అలాగే ఆయన జన్మదిన శుభాకాంక్షల కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24 గంటలు పూర్తికాకముందే తొలగించడయస్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహానికి దారితీసింది. బీజేపీ శ్రేణులు మరియు స్థానిక ప్రజలు కలిసి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసిన మోదీ చిత్రపటాన్ని అకస్మాత్తుగా తొలగించడయపూర్తిస్థాయి రాజకీయ వివాదానికి కారణమైంది. కమిషనర్ వ్యవహారశైలికి నిరసనగా మోదీ చిత్రపటం మళ్లీ ఏర్పాటుకమిషనర్ వివక్షాత్మక వైఖరికి తీవ్ర నిరసనగా, స్థానిక ప్రజలు మరియు బీజేపీ నాయకులు కలిసి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మోదీ చిత్రపటాన్ని మళ్లీ ఏర్పాటు చేశారు. దేశ ప్రధానమంత్రిపై ప్రజల్లో ఉన్న గౌరవాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకోవడం సహనం చెరిపేసే చర్య అని అన్నారు. "కాంగ్రెస్ ఒత్తిళ్లకు లొంగి పనిచేస్తున్న కమిషనర్" %-% బీజేపీ ఆరోపణ మోదీ ఫ్లెక్సీలు 24 గంటలు పూర్తికాకముందే తొలగించగా, ఇతర నాయకుల ఫ్లెక్సీలు రోజుల తరబడి అలాగే ఉంచడయపరిపాలనలో పాక్షికతకు బహిరంగ నిదర్శనం అని బీజేపీ మండిపడింది. బీజేపీ బడంగ్‌పేట్ అధ్యక్షులు రాలగూడం రామకృష్ణారెడ్డి ,మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంయుక్తంగా పేర్కొన్నారు: "మున్సిపల్ కమిషనర్ నిష్పాక్షిక అధికారిలా కాకుండా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడులకు లోనై నిర్ణయాలు తీసుకుంటున్నారు. మోదీ చిత్రపటం తొలగించడం, ఫ్లెక్సీలను వేగంగా తొలగించడయదేశ ప్రధానమంత్రికి చేసిన అవమానం. ఇలాంటి చర్యలను ప్రజలు సహించరు" అని పేర్కొన్నారు. ఎవరి ఆదేశాలపై మోదీ గారి చిత్రపటం తొలగించబడింది? ఫ్లెక్సీలపై సమాన నిబంధనలు ఎందుకు అమలు చేయలేదు?

**కమిషనర్ నిష్పాక్షికత ఎక్కడ?**

"పరిపాలనలో నిష్పాక్షికత తప్పనిసరి" – బీజేపీ హెచ్చరిక దేశ ప్రధానమంత్రిపై ప్రజల గౌరవానికి భంగం కలిగించే నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీజేపీ తీవ్రంగా పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటి వివక్షాత్మక చర్యలు పునరావృతం కాకుండా అధికారులు నిష్పక్షికంగా పనిచేయాలని బీజేపీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, ముల్లిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు క్యారాగారి అరవింద్, అగ్రిసెట్టి సైదులు ఏ. యాది రెడ్డి, రామాచారి, మురళీధర్ రెడ్డి, సతీష్ నంద, కిరణ్ రాజ్, మధుతేజ, అఖిల్, కృష్ణ యాదవ్, మల్లేష్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రవాదం కొత్తదారుల్లో ప్రారంభం కావడం దురదృష్టకరం

- **సామాజిక భద్రత మనందరి ప్రధమ కర్తవ్యం - శ్రీరాములు అందెల**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:** ఢిల్లీ మరియు శ్రీనగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్పందించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో శ్రీరాములు మాట్లాడుతూ దేశ భద్రత మన అందరి సామాజిక బాధ్యత అని.... దేశంలో తీవ్రవాదం కొత్త దారుల్లో ఆరంభం కావడం దురదృష్టకరమని, ఉన్నతమైన వృత్తిలో ఉన్నవారు కూడా ప్రజల ప్రాణాలను హరించడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుతూ మన పరిసరాల్లో, కాలనీలలో, గ్రామాల్లో అపరిచిత వస్తువులు, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండటం ప్రతి పౌరుడి కర్తవ్యం అన్నారు. మన మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో అనాధికారికంగా విదేశీ వలసదారులు అక్రమంగా నివసిస్తున్నారు అనే అనుమానాలు ఉన్నాయని. ఈ నేపథ్యంలో, మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని కాలనీ అధ్యక్షులు, సంఘ ప్రతినిధులు, మరియు ప్రజలంతా కలిసి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సుల్లో భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనుమా నాస్పద విషయాలను సంబంధిత అధికారులకు ఎలా తెలియజేయాలి కాలనీలు, పంచాయతీలు స్థాయిలో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించి, సమిష్టిగా చర్యలు తీసుకుంటే మన సమాజం మరింత సురక్షితంగా ఉంటుందన్నారు. మన దేశ భద్రత – మన బాధ్యత. మన మహేశ్వరం నియోజకవర్గాన్ని – మన చేతులలో భద్రంగా ఉంచుకుందాం.

# గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన

- **ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన కేఎల్ఆర్**
- **మహేశ్వరం మండల్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అంగోత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆంగోత్ గోపాల్ నాయక్ అధ్యక్షతన ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో పాల్గొన్న ఏనుగు జంగారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు దసరా నాయక్ గ్రంథాలయ డైరెక్టర్ సేవియా నాయక్ బూత్ అధ్యక్షుడు హరి సింగ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాగేందర్ రవి వర్తుల రఘుపతి మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారు గల్లా లాజర్ శివగంగా చైర్మన్ అల్లే కుమార మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ ఏఎంసి డైరెక్టర్ అల్లే బిక్షపతి మండల్ యూత్ అధ్యక్షుడు రాజు మాజీ సర్పంచ్ రాజు నాయక్ అంగోత్ వినోద్ నాయక్ నేనావత్ గోవింద్ నాయక్ సురేందర్ హనుమంతు ప్రభువు రామవత్ మోహన్ రామవాత్ గోపాల్ భాగ్య చేన్య మధు దేవేందర్ జగన్ రామావత్ రవి ఆంగోత్ హరిసింగ్ అంగోత్ గోపాల్ మేఘ వత్తు హరి గణేష్ తేజ అంజి గోపి శీను బన్సీ భాస్కర్ రమేష్ రామ్లా శివ ఆర్ శీను కె రాములు కే మైసయ్య పి చందు ఏ రాకేష్ జి రాకేష్ ఏ అరుణ్ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ



- **పనపాకంలో 2 వేల సంతకాలు సేకరణ..**
- **స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేసిన ప్రజలు**
- **చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అందజేసిన పూర్తయిన ప్రతులు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి నవంబర్ 15 :** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణకు గ్రామాల్లో భారీ స్పందన లభిస్తోంది. అందులో భాగంగానే చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలో చేపట్టిన సంతకాల సేకరణకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేశారు. ప్రతి గ్రామంలో మహిళలు, యువత ముందుకు వచ్చి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇచ్చారు. పనపాకంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంకు భారీ స్పందన రావడంతో పక్క గ్రామాల ప్రజలు కూడా తమ వ్యతిరేకతను తెలియపరచడానికి ముందుకు వస్తున్నారు. ప్రజా ఉద్యమంలో సంతకాలు పూర్తి చేసిన ప్రతులను రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అందజేశారు. పనపాకం లో కోటిసంతకాలు ఉధ్యమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారిలో కసా గోపాల్,అమాస నాగేశ్వరరావు, చెంగల్ పండు ,శేషాద్రి, సుదర్శన్, శివనాథం, సురేష్,హిమగిరి, రాము, సుబ్రమణ్యం,లు ఉన్నారు. వీరందరినీ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి చేతులు మీదుగా హర్షిత్‌రెడ్డికి స్థానిక నేతలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బొజ్జా వెంకటరత్నం,పార్టీ నేతలు అగరాల దేవారెడ్డి, చెంగల్రాయులు, కోటీశ్వర్ రెడ్డి,బొజ్జా ఆనంద, అమాస పవన్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# భవిత భవనాల పనులను వెంటనే మొదలుపెట్టాలి




- **నూతనంగా మంజూరు అయిన భవిత భవనాల పనులను వెంటనే మొదలుపెట్టాలి.**
- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి పాఠశాల భవనాల మరమ్మత్తులు, యూనిఫాం, డ్రాప్ బాక్స్, విద్యుత్తు, టాయిలెట్స్ తదితర అంశాలపై ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ , ఇడబ్ల్యుఐడిసి ఏఇ లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నూతనంగా మంజూరు అయిన పెద్దేముల్, తాండూర్, చౌడాపూర్ మండలాల్లో భవిత కేంద్రాలకు వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనాలపై నీరు నిలవకుండా, చెత్త చెదారం లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా టాయిలెట్లు ఉ ండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి లో మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ముఖ హాజరు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యాధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు, పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని పౌరస అధికారాలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకా దేవి, పంచాయతీ రాజ్ ఇ.ఇ. ఉమేష్, ఎంఇఓ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన అధికారుల



**నేటి సాక్షి (జిన్నారం) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ సోలక్పల్లి, ఇమామ్ నగర్, గ్రామాలలో ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన జిన్నారం తహసిల్దార్ దేవదాస్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఇందిరమ్మ హౌసింగ్ డిప్యూటీ వసుధ, జిన్నారం ఎస్ఐ హనుమంత్, సజ్జల, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, జిన్నారం మండల కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్క అర్హులైన కుటుంబ సభ్యులు ఈ ఇందిరమ్మ ఇళ్లను సద్వినియోగం చేసుకొని వాళ్ళ కలను సహకారం చేసుకోవడానికి ప్రభుత్వం అన్ని విధ ల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ నిర్మాణాలు ఆదర్శవంతంగా ఉన్నాయని తెలిపారు.

## బీహార్ ఎన్నికల విజయ సంబరాలు



**నేటి సాక్షి జిన్నారం: (బొల్లారం మున్సిపాలిటీ) :** బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ (జనతాదళ్ (యూనైటెడ్) – బీజేపీ కూటమి) ఘన విజయం సాధించిన సందర్భంగా. బొల్లారంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కే జె ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్ని తాకాయి! బీజేపీ కార్యకర్తలు నాయకులు స్వీట్లు పంచుకుంటూ,పండ్లను పంపిణీ చేస్తూ తమ సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఘనంగా చాటుకున్నారు. కే జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, స్వయంగా కార్యకర్తలకు, ప్రజలకు పండ్లు పంచుతూ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయ నిత్య పూజలకు వస్తువులు విరాళం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 15 :** స్థానిక రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి దాతలు నిత్య పూజలో ఉపయోగించే ఉపకరణాలను అందించారు దేవినేని కృష్ణమూర్తి శీలం అంజప్ప కుటుంబ సభ్యులు రూ 13 వేలు విలువ చేయు డమరుకం అదేవిధంగా రూ 5 వేలు విలువ చేయు పంచ పాత్రలను విజయమ్మ ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులకు విరాళంగా అందించారు శనివారం స్వామివారిని ఉత్పన్న ఏకాదశి సందర్భంగా విశేష అలంకరణ చేశారు ఈ మేరకు భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించారు

## ఐకెపి కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్



**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి నవంబర్ 15 :** ఐకెపి కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద. శనివారం నల్లబెల్లి మండలం గోవిందపూర్ గ్రామంలోని ఐకెపి కేంద్రాలను కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. ప్రైవేట్ దళారులకు అమ్మి రైతులు మోసపోకుండాదాని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలవకుండా దాన్యం తడవకుండా పట్టాల సిద్ధంగా ఉంచాలని కాటా వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం సంధ్యా, ఎమ్మార్వో ముప్పు కృష్ణ,ఎంపీడీవో శుభనివాస్, ఏవో బన్న రజిత, డిపిఎం దాస్, ఏపీఎం సుధాకర్, మండలాధికారులు సీసీలు, రైతులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఘనంగా భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి



**నేటి సాక్షి వికారాబాద్:** భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి పురస్కరించుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రం దేదియపడ, నర్మదా జిల్లా నుండి గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపేంద్ర పటేల్ తో కలిసి జెన్జాతీయ గౌరవ్ వర్ష్ పక్వాడ నవంబర్ 1 నుండి 15 నుండి పక్షం రోజులు నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ ద్వారా ప్రధాన మంత్రి సందేశాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీఎంహెచ్ఓ డి .స్వర్ణకుమారి, బీసీడీఓ మాధవరెడ్డి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు , గిరిజన సంక్షేమ అధికారులు విద్యార్థులు వీక్షించారు. జెన్జాతీయ గౌరవ్ వర్ష్ పక్వాడ ముఖ్య ఉద్దేశం దేశంలోని అట్టడుగున ఉన్న గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చెందే దిశగా పనిచేస్తుంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి వికారాబాద్ జిల్లాలో 13 మండలాల్లోని 31 గిరిజన గ్రామాలను గుర్తించడం జరిగింది. ప్రతి గ్రామానికి 2 కోట్ల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ఈ నిధులను ఉపయోగిస్తారు.

# కల్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి

- **కుత్బుల్లాపూర్‌లో కొత్త కల్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు కొలన్ హన్మంత్ రెడ్డి**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 15 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించబోయే కల్యాణ మండప నిర్మాణ పనులను లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న హన్మంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు వేణు గౌడ్, బుచ్చిరెడ్డి, రవీందర్, మేడ్చల్ ఎస్సీ సెల్ కన్వీనర్ చెన్నయ్య, డివిజన్ అధ్యక్షులు గణేష్, మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ భాయ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, భరత్ గౌడ్, అలేటి శ్రీనివాస్, యువరాజ్, చంద్రశేఖర్, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, ఆర్.కే., సోమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి

**డాక్టర్ సాంబశివరావు**



**నేటి సాక్షి,నల్లబెల్లి, నవంబర్ 15:** నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ సాంబశివరావు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని, పరిధిలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. వైద్య రికార్డులు, టీకాలు, గర్భిణీ స్త్రీల సేవల రికార్డులను పరిశీలించారు.సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహార కార్యక్రమం, బాల ఆరోగ్య పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం వద్ద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. మందుల లభ్యత, శుభ్రత విషయాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్య రక్షణే తమ ప్రధాన లక్ష్యమని డా. సంపశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసి పోరాటయోధుడు జయంతి




- **జన్ జాతీయ గౌరవ్ దివాస్.. ఆదివాసి పోరాటయోధుడు జయంతి**

**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి నవంబర్ 15:** నవంబర్ 15 నాడు బీర్సా ముండా జయంతిని జెన్ జాతీయ గౌరవ్ దివాస్ గా పాటిస్తున్నాం. ఆదివాసీల్లో పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బీర్సా ముండా, ఆదివాసీల రాజ్యాన్ని తేవడానికి సమర శంఖం పూరించాడు. ఆయన తన ఆదివాసి ప్రజలకు రాని రాజ్యానికి అంతం పలుకుదాం మన రాజ్యాన్ని స్థాపితం అనే నినాదం ఇచ్చిన ఆదివాసి పోరాట యోధుడు జెన్ జాతీయ గౌరవ దివాస్ బీర్సా ముండా 150వ జయంతి వేడుకలు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల మూడు చెక్కలపల్లి లో ప్రధానోపాధ్యాయులు మ్.శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిటిడిఓ డి. సౌజన్య ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ముండా తెగకు చెందిన సుగుణ కార్మిహాలు దంపతులకు 1875 నవంబర్ 15న చోట నాగపూర్ సమీప చిలకడ ప్రాంతంలోని బాబా గ్రామంలో ఆయన జన్మించాడు. అంటూ ప్రాథమిక విద్యను కొద్దికాలం అభ్యసించిన తర్వాత ఒక జర్మన్ మిషనరీ స్కూల్లో చేరాడు. ఆ పాఠశాలలో చేరాలంటే క్రైస్తవుడై ఉండాలన్న నిబంధన ఉ ండటం వల్ల ఆయన మతమార్పిడి చేసుకున్నాడు. కొన్నేళ్లలోనే స్కూల్ నుంచి బయటకు వచ్చి క్రైస్తవా న్ని త్యాజించి తన సొంత ఆదివాసి ఆచారాలనే ఆచరించడం ప్రారంభించారు. కూలి పనుల కోసం వలస వెళ్లేవారు దీన్ని గమనించిన బీర్సా తన జీవులందరినీ సమావేశపరిచి బ్రిటిష్ వాళ్లకు కప్పులు కట్టవద్దని వాళ్ళను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు అంటూ తెలుపుతూ విద్యార్థులకు బీర్సా ముండా పోరాటాలను, త్యాగాలను గుర్తు చేస్తూ అంతటి మహానీయులను ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తిగా నిలవాలని కొనియాడారు. ఈ సందర్భంగా డిటిడిఓ సౌజన్య మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తీర్సా ముండా ఆశయాల సాధనకై పోరాడాలని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై ఆరాధిసి త్వరలో మీకు అన్ని రకాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముప్పు కృష్ణ,మండలాధికారులు, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు

# మోహన్‌నాయుడుకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శ..!



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చంద్రగిరి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మోహన్ నాయుడును రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకుని వచ్చిన ఆయనను కల్‌రోడ్డుపల్లిలోని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వైఎస్ఆర్‌సీపీ చంద్రగిరి నియోజక వర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో మోహన్ నాయుడును హర్షిత్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడించగా మోహిత్‌రెడ్డి కూడా ఆరోగ్యం కుదుట పడేంత వరకు విశ్రాంతి తీసుకోవాలని, అత్యవసరంగా ఏ అవసరం వచ్చినా తమకు సమాచారం అందించాలన్నారు. మోహన్ నాయుడును పరామర్శించిన వారిలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, దేవారెడ్డి, కోటి రెడ్డి, చెంగల్రాయులు, వెంకటరత్నం, నాగరాజు, రమేష్ లు వున్నారు.

# గ్లోబిట్ సమ్మిట్-2025 విద్యుత్ పనులను పర్యవేక్షించిన...

**టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలుకమర్రి చక్రపాణి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని ఫోర్త్ సిటీలో వచ్చే నెల డిసెంబర్ 8,9 తేదీల్లో జరగనున్న గ్లోబిట్ సమ్మిట్–2025 సదస్సుకు సంబంధించిన విద్యుత్ ఏర్పాట్లను టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలుకమర్రి చక్రపాణి పరిశీలించారు. మహేశ్వరం 400 కెవీ సబ్ స్టేషన్, మీరఖాన్ పేట 33 కెవీ సబ్ స్టేషన్, నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు సహా జరుగుతున్న పనులను పరిశీలించి అవసరమైన సూచనలు చేసినట్లు కందుకూరు డివిజనల్ ఇంజనీర్ గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌తో పాటు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్,ఏడిఈ.శంకర్,ఏ.ఈ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్యకు సన్మానం



**నేటి సాక్షి గన్నేరువరం : (బుర్ర అంజయ్య గౌడ్) :** తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య గారిని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు సంఘ భవనంలో కలిసి సన్మానం చేసిన గన్నేరువరం మండల మున్నూరు కాపు సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గంప ఎంకన్న గన్నేరువరం మండల అధ్యక్షులు బొడ్డు సునీల్ మార్గం మల్లేశం బొడ్డు భూపతి గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు బాలయ్య మైలారం గ్రామ శాఖ అధ్యక్షులు వారాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
16 నవంబర్ 2025


# ఊపిరితిత్తులు జాగ్రత్త- న్యూమోనియా ప్రాణాంతకం

- పిల్లలు, వృద్దులు, దీర్ఘకాలిక రోగులకు ఇబ్బంది
- చలికాలంలో వ్యాధి వ్యాప్తి ఎక్కువ
- అవగాహన అవసరం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- డాక్టర్ రాజశేఖర్



**నేటిసాక్షి : జగదేవపూర్ నవంబర్ 15 :** సాధారణంగా ఊపిరితిత్తులలో వచ్చే ఇన్ ఫెక్షన్ ను న్యూమోనియా అంటారు. ఇది పిల్లలు, వృద్దులు ధూమపానం అలవాటు ఉన్నవారు, రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి వస్తుంది. న్యూమోనియా పట్ల నిర్లక్ష్యం చేస్తే మృత్యువాతపడే అవకాశం ఉంటుంది. న్యూమోనియాని ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా బయట పడవచ్చు. ఊపిరితిత్తులలో ఇన్ ఫెక్షన్ కారణంగా న్యూమోనియా వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధిలో వైరస్, రియా, ఫంగస్ రకాలు ఉన్నాయి. క్షయ కూడా ఈ వ్యాధిలో ఒక రకమే. చల్లటి వాతావరణం ఉన్నప్పుడు ఈ వ్యాధి ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఊపిరితిత్తుల్లో ఆల్వియోలి ద్రవం లేదా చీముతో నిండినప్పుడు శ్వాస తీసుకోవడం నరకంగా మారుతుంది. చెస్ట్ ఎక్స్‌రే ద్వారా న్యూమోనియాను నిర్ధారిస్తారు. అప్పటికి వ్యాధి నిర్ధారణ పూర్తి స్థాయిలో కాకుంటే సిటి చెస్ట్ స్కాన్ తీసి నిర్ధారణ చేస్తారు. అవసరమైన వారికి బ్రాంకోస్కోపి ద్వారా ఈ వ్యాధిని నిర్ధారిస్తారు. చలికాలంలో న్యూమోనియా ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున పిల్లలు, వృద్దులు, దీర్ఘకాలిక రోగులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజశేఖర్ సూచనలు, సలహాలు, జాగ్రత్తలు వివరించారు.

### న్యూమోనియా వ్యాధి లక్షణాలు

చలికాలం వచ్చిందంటే చాలా మందిలో న్యూమోనియా వ్యాధి ప్రబలుతుంది. ఛాతిలో నొప్పి, కఫంతో కూడిన దగ్గు, ఆయాసం, నోటి నుండి రక్తం పడడం, జ్వరం, నీరసం, వికారం, వాంతులు, విరోచనలు కావడం వ్యాధి లక్షణాలు. న్యూమోనియా చిన్న వయసులోని పిల్లల నుంచి ఏ వయస్సు వారికైనా రావచ్చు. చలికాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. డయాలసిస్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి , హెచ్ఐవి రోగులు, చిన్న పిల్లలు, పొగ, మద్యం తాగేవారికి ఎక్కువగా సోకె అవకాశం ఉంటుంది. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

న్యూమోనియా ఆస్తమా ఉన్నవారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతికి కర్చీఫ్ అడ్డం పెట్టుకోవాలి. న్యూమోనియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలి. కాలుష్యం ఉండే చోట తిరుగ కూడదు. మధుమేహ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవాలి. రోజు కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు తీసుకోవాలి. స్వీట్లు, మైదా, గోధుమలు, అన్నం తక్కువగా తీసుకోవాలి.

# మాల మహానాడు బండిఆత్మకూరు మండల నూతన కమిటీ ఎంపిక

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బండి.దేవాంతకుడు



**నేటి సాక్షి బండిఆత్మకూరు నవంబర్ 14 :** శనివారం నాడు బండిఆత్మకూరు పట్టణంలో, మాల మహానాడు నూతన కమిటీనీ మాల మహానాడు మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రెసిడెంట్ గా దర్గా.చిన్న చెన్నయ్య, మండల ఉపాధ్యక్షుడుగా దాసి.బాలరాజు, మండల సెక్రెటరీగా కొర్రపోలు సుధాకర్, మండల ఉపాధ్యక్షుడిగా బరిగేల.కిట్టు, కోశాధికారిగా పరదేశి.సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బండి.దేవాంతకుడు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల సంఘాల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుకూరి.అశోక్ రత్నం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చెరుకూరి.అశోక్ రత్నం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న లు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రిమిలేరి విధానం వలన మాలులకు తీవ్ర అన్యాయం జరిగిందని క్రిమిలైజేషన్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం రద్దు చేసిన 26 పథకాలను తిరిగి పునరుద్దించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం అవుతున్న ఒక అంబేద్కర్ యువజన విధానం పథకం తప్ప ఏ ఒక్కటి అమలు చేయలేదని స్థాయిలో ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దర్గా.నరసింహుడు, మాజీ సర్పంచ్ వేదనాయకం మాజీ ఎంపీటీసీ భాస్కర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సుధాకర్, మాల మహానాడు మహిళా రాష్ట్ర అధ్యక్షులు రోజక్క, మాల మహానాడు జేఏసీ రాష్ట్ర రాయలసీమ అధ్యక్షులు బి.మద్దిలేటి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం.నాగరాజు, మాల మహానాడు నంద్యాల జిల్లా కార్యదర్శి కే.శివుడు, మద్దూరు మాజీ సర్పంచ్ మద్దిలేటి, వెలుగోడు మాల మహానాడు మండల అధ్యక్షుడు చెన్నయ్య, కడప అంబేద్కర్ శివాజీ, బాలరాజు, తదితర మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబం సమాజానికి మూల స్తంభం



- సప్త శక్తి సంఘం కార్యక్రమంమహిళలతో ఘనంగా నిర్వహించిన
- ముఖ్య అతిథులు రాజేంద్రనగర్ డివిజన్ కార్పోరేటర్ పొడవు అర్చన జయప్రకాష్
- పొదుపు సంఘ మహిళా అధ్యక్షురాలు మంజుల
- శ్రీ సరస్వతి విద్యాపీఠం రిటైర్డ్ ఆచార్యులు ఆదిమూలం పద్మా రాణి

**నేటి సాక్షి రాజేంద్రనగర్ :** సమాజంలో కుటుంబం మూల స్తంభం అని శ్రీ సరస్వతి విద్యాపీఠం రిటైర్డ్ ఆచార్యులు ఆదిమూలం పద్మా రాణి అన్నారు.శ్రీ సరస్వతి శిశు మందిర్ శివరాంపల్లి పాఠశాల యందు సప్త శక్తి సంఘం కార్యక్రమం మహిళలతో ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాజేంద్రనగర్ డివిజన్ కార్పోరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ , పొదుపు సంఘ మహిళా అధ్యక్షురాలు మంజుల శ్రీ సరస్వతి విద్యాపీఠం రిటైర్డ్ ఆచార్యులు ఆదిమూలం పద్మా రాణి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా ఆర్. అనురాధ గవర్నమెంట్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ కె. విజయలక్ష్మి ఆర్.ఎస్.ఎస్. సేవికాసమితి సభ్యులు కుటుంబ ప్రబోధన్ గురించి పర్యావరణ పరిరక్షణ అంశాలపై విస్తృతంగా ప్రసంగిం చారు. కుటుంబం సమాజానికి మూల స్తంభం అని మంచి కుటుంబం విలువలతో పెరిగిన వ్యక్తులే సమాజాభివృద్ధికి పునాది వేస్తారని, పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా స్వీకరించు చిన్నచిన్న చర్యల ద్వారా పెద్ద మార్పు సాధ్యమవుతుందని మహిళలకు ప్రేరణ ఇచ్చారు అదేవిధంగా సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర పై ప్రసంగించారు. కుటుంబంలో స్త్రీ యొక్క పాత్ర క్షమా ,మాతృ, ధైర్య ,వివేకం ఉండాలి. అని ప్రస్తావన చేశారు. ఒక కుటుంబంలోని ఆడ మగ పిల్లల మధ్య వ్యత్యాసం లేకుండా చూడాలని బాగా చదివించి ప్రయోజకులను చేయాలని. మరియు పిల్లల ప్రవర్తన తోటి వారికి సహాయం తదితర అంశాలపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కె .శ్రీనివాస్, కమిటీ సభ్యులు శ్రీ పెండ్యాల చంద్రమోహన్ ,సదాల చెంద్రారెడ్డి , గొట్టి అనిల్ , కందాడ జంగారెడ్డి,గుమ్మడి మోహన్ రెడ్డి, ఆచార్యుల బృందం పాల్గొన్నారు.

# రాఘవపేటలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతుల ఇబ్బందులు తొలగించాలి
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**నేటి సాక్షి - మల్లాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల శాసనసభ్యుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక రైతులకు ధాన్యం అమ్మకంలో సౌలభ్యం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం ప్రభుత్వం, సంబంధిత విభాగాల ప్రధాన బాధ్యతన్నారు. రైతు సంక్షేమమే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం లేకుండా త్వరితగతిన కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తూకం వేసిన వెంటనే ధాన్యాన్ని వాహనాల్లో లోడ్ చేయాలని, రైతులు ఎక్కువ సమయం వేచి ఉండే పరిస్థితులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ శాతం, ధరల నిర్ణయం, చెల్లింపుల విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి అనుమానాలు రాకుండా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో తక్షణ స్పందనతో సేవలు అందించాలి. రైతు కష్టం అర్థం చేసుకుని, వారి సమస్యలు తక్షణం పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం పనిచేయాలని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కేంద్రం ప్రారంభంతో రాఘవపేట మండలంలోని రైతులకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని, ఇతర గ్రామాల్లోనూ ఇలాంటి కేంద్రాలు త్వరలో ప్రారంభమవుతాయని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఐకెపి అధికారులు, గ్రామ నాయ రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు ఆర్యవైశ్య వన సమాదారన..

**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 15 :** కూసుమంచి మండలంలోని ఆర్యవైశ్యల వన సమాధారన కార్యక్రమం ఆదివారం జరపనున్నట్లు మండల అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ వన సమాధారన కార్యక్రమం పోచారం వెళ్ళే మార్గంలో శాస్త్రి తోటలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఆర్యవైశ్యులు అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి వన సమాధారన కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరారు.. ఆర్యవైశ్య మండల కమిటి సభ్యులు వన సమాధారన కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేయాలన్నారు..

# పలు కుటుంబాలకు ఎమ్మెల్యే కందాళ పరామర్శ.



**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 15 :** కూసుమంచి మండలంలో శనివారం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పలు మృతుల కుటుంబాలను పరామర్శించారు.. తొలుత కిష్టాపురం గ్రామానికి చెందిన మడవ సునీత, కొక్కిరేణి సతీష్, కొక్కిరేణి నాగమణి , జుజ్జులరావు పేట గ్రామానికి చెందిన బక్కతట్ల వెంకటేష్ , మంగలి తండా మాజీ ఎంపీటీసీ బానోత్ మంగ్య నాయక్ ,ఈశ్వర్ మాదారం అప్పల కోటమ్మ, షేక్ సైదులు, యారబోలు నారాయణరెడ్డి ,రాజుపేట్ట బజార్ మిట్టెగడపల గోవింద్ , రాజుపేట గ్రామంలో సబ్బు యాంకమ్మ కుటుంబాలను పరామర్శించి ,వారి కుటుంబాలకు సాన-ుభూతిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య , ప్రధాన కార్యదర్శి ఎండి ఆసిఫ్ , సీనియర్ నాయకుడు మలీదు వెంకన్న , కల్లూరిగూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు ,యూత్ అధ్యక్షుడు తంగెళ్ళ బుచ్చిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు..

# బీజేపీ నేతృత్వంలో పాలు అభిషేకం-విజయోత్సవాలు

**బీహార్ ఎన్నికల విజయం సందర్భంగా కుత్బుల్లాపూర్‌లో**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 15 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి నిన్న జరిగిన ఎన్నికల ఫలితాల్లో బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంలో కుతుబుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో 126 డివిజన్ లో విజయోత్స సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం & టపాకాయలు పేల్చడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా బిజెపి మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ ఎస్ మల్లారెడ్డి రావడం జరిగింది. లిగాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావు కేశవ్ యాదవ్ మరియు డివిజన్లోని ముఖ్య నాయకులు.. రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుధ, సిద్ధిరాం రెడ్డి, పరశురాం ,సిద్ధారెడ్డి , జగన్, నరేష్ గౌడ్ రాజు,మురళీకృష్ణ ,మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాసేవలో ప్రతినిత్యం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 15 :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
ఆదివారం
16 నవంబర్ 2025

# కుత్బుల్లాపూర్‌లో పలు శుభకార్యాలలో పాల్గొన్న..

**బిజెపి నాయకుడు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 15 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో పలు శుభకార్యాలలో పాల్గొన్న లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

# గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు - బిర్సా



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** భగవాన్ బర్సా 150 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ)బి ఎస్ లత మాట్లాడుతూ బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు భగవాన్ బీర్సా ప్రజలకు పూర్తిదాయకమని అన్నారు.దర్తి అభా గా ప్రజల హక్కులు గిరిజన సంస్కృతి పరిరక్షణ కోసం అయన చేసిన పోరాటం చిరస్మరనియమని తెలిపారు.ఈ కార్యక్రమం లో అధికారులు పాల్గొన్నారు.

# 108.102.అంబులెన్స్ అకస్మాత్తుగా తనిఖీ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా మేనేజర్ యశోద ఐలయ్య గొల్లపల్లి మండల కేంద్రం లో 108.102 అంబులెన్సును ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు ఈ సందర్భంగా ఆయన అంబులెన్స్ లో ఉన్న వైద్య పరికరాలు ఔషధ విలువలు రికార్డులు వాటి పనితీరు సమీక్షించారు రోగులకు తక్షణ ప్రథమ చికిత్స అందించడంలో ఎటువంటి లోపా లు ఉండకూడదని సిబ్బందికి సూచించారు ఈ నెలలో ఎక్కువగా అస్తమా చాతి నొప్పి కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నందున అంబులెన్స్ లో ఆక్సిజన్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు క్షేత్ర గాత్రులకు వేగవంతమైన వైద్య సేవలు అందించడం పై దృష్టి పెట్టాలని సూచించారు గొల్లపల్లి మండల 102.108 సిబ్బంది చూపుతున్న కృషి పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో యి యం టీ. గిరిబాబు జుంజు పెల్లి అరుణ్ పైలెట్ అశోక్ పాల్గొన్నారు

# కర్లపాలెం హైస్కూల్లో బాపట్ల జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం ఉన్నత పాఠశాలను బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు, విద్యార్థుల యొక్క స్థాయిని పరిశీలించారు అనంతరం మధ్యాహ్న భోజనాన్ని, పప్పు చెక్కలను, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల పరిధిలో ఉన్న కే పి స్కూల్ ని, ఎంవీ రాజుపాలెం ఉన్నత పాఠశాలను కూడా ఆయన దర్శించారు.పాఠశాలను ఉన్నతగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకి సూచనలు ఇచ్చారు. మరియు విద్యార్థులనుఉ సాంకేతిక విద్యను, నైతిక విద్యను కూడా విద్యార్థులకి బోధించాలని సూచించారు.ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజని , ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ , ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరా నిఘాలో సంగుపాలెం కోడూరు





- పల్లె నిద్ర కార్యక్రమంలో వెంకట శివ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్
- ఇన్స్పెక్టర్ వెంకట శివప్రసాద్ కు ఘన సత్కారం
- సత్కరించిన మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** బాపట్ల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఉమామహేశ్వర్ IPS గారి ఆదేశాలతో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంలో సంగుపాలెం గ్రామంలో చందోలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీ వెంకట శివ కుమార్ పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట శివ కుమార్ మాట్లాడుతూ సంగుపాలెం కోడూరు సీసీ కెమెరా నిఘాలో ఉందని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రస్తుతం యువత మాదకద్రవ్యాల మత్తులో తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఎవరైనా గంజాయి మరియు డ్రగ్స్ విక్రయించిన సేవించిన తమ దృష్టికి తేవాలని, ముఖ్యంగా సెల్ ఫోన్ లో ఆన్లైన్ గేమ్ ద్వారా ఆర్థికంగా నష్టపోవడమే కాక ఆత్మహత్య కు దారితీస్తుందని అవసరం మేరకు సెల్ ఫోన్ ను ఉపయోగించుకోవాలని తల్లిదండ్రులు పిల్లలకు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ వారితో కలిసి చర్చించుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు గ్రామంలో తటస్థించిన తమ దృష్టికి తేవాలని, ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఫ్రెండ్లీ పోలీసింగ్ కు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కోరారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనానికి సంబంధించిన పత్రాలు మొత్తం కలిగి ఉండాలని మితవేగంతో ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. రాత్రులు యువకులు రోడ్లమీద సంచరించవద్దని రాత్రులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాము అని తెలియచేసారు.ఇంకా గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తనకు తెలియజేయాలని కోరగా గ్రామస్తులు అడిగిన సమస్యకు సానుకూలంగా స్పందిస్తూ ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడని కావున ప్రతి ఒక్కరూ తమ తమ గృహాలకు వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు అవకాశం ఉన్నంతవరకు గ్రామస్తులు సహకారంతో ప్రతి వీధికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకుని వస్తే ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా చందోలు పోలీస్ స్టేషన్ ను జిల్లాలో నెంబర్ వన్ స్థానం నిలబెట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట శివకుమార్ గారిని డాక్టర్ గ్లోరి యానెట్ సన్మానించి మీ ఆధ్వర్యంలో మన పోలీస్ స్టేషన్ ను రాష్టంలో ప్రధమస్థానంలో నిలబెడతారు అని ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, గ్రామ పార్టీ అధ్యక్షలు కడియాల ప్రసాద్, బర్మా జాన్ బాబు, నర్రా హరికృష్ణ, వెంకట స్వామి, జయేంద్ర,బొర్రా ఫ్రాన్సిస్, నరజాల శ్రీనివాసరావు, చిన్నబ్బాయి, వడ్లమూడి పండుబాబు, మరియు గ్రామ పెద్దలు, యువకులు,పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.

# చలో కలెక్టర్ రేట్ జయప్రదం చేయండి



- ఈనెల 22న చలో కలెక్టరేట్ తలాండి శ్రావణి కుటుంబానికి న్యాయం జరగాలి
- ముంజ ఆనంద్ కుమార్

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 15 :** గత నెల అక్టోబర్18వ తేదీన జరిగిన కుల దురంకారహత్య తలాండి శ్రావణి కుటుంబానికి న్యాయం జరగాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాగజ్ నగర్ మండలంలోని పర్దాన్ గూడా లో కరపత్రాల విడుదల చేయడం జరిగింది కుల దురంకరణ హత్యకుగురి అయినా శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని దోషులను త్వరగా శిక్షించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూడాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉ ద్యోగం తో పాటు 25 లక్షల ఎక్స్ గ్రెషన్ ఐదెకరాల సాగు భూమి ఇవ్వాలని ఇలాంటి హత్యలు జరగకుండా చూడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ అన్నారు, ఈనెల నవంబర్ 22న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఆదివాసులపై మరియు ఇతరులపై జరుగుతున్న దాడులను మహిళలపై జరుగుతున్న దాడులను కులదూరం కారణ హత్యలపై జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గేడం కవిత, మడావి శాంత, గేడం పుష్ప, మడవి సంధ్యారాణి, ఆత్రం రమేష్, కోవా విజయ్ ,మడావి రవికుమార్, ఆత్రం గణపతి, గేడం శ్రీనివాస్, ఆత్రం కృష్ణ, కుడుముత శివ ,తదితరులు పాల్గొన్నారు

# భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి

- భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 15 :** కాగజ్ నగరిలి: పట్టణంలోని పీ.ఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ రోజు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 25 సంవత్సరాలకు తక్కువ జీవించినా, మధ్య భారత దేశంలోని ఆదివాసీ సమాజంపై చెరగని ముద్రవేశారని కొనియాడారు. ముండా రెబెలియన్ కు నేతృత్వం వహించిన భగవాన్ బిర్సా ముండా మధ్య భారతదేశంలోని ఆదివాసులందరినీ ఒకతాటిపై నడిపించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించారనీ, వారి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం వారి జయంతిని జన జాతీయ గౌరవ దివస్ గా జరుపుతుందని తెలిపారు.ఆదివాసుల సంక్షేమం కోసం పీ.ఎం జన్మన్, పీ.ఎం జుగా తదితర పథకాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణ, అధ్యాపకులు రామయ్య, ఆదివాసి నాయకులు మెస్రం రాజారాం, సడ్మేక రమేష్, మడావి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలపై డీఐఈఓ ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సిద్దిపేట జిల్లా విద్యా అధికారి (డీఐఈఓ) రవీందర్ రెడ్డి శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భనలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించిన ఆయన, ఇంకా హాజరు పెంచేలా చర్యలు తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. అర్ధ వార్షిక పరీక్షల ఫలితాలను పరిశీలించిన డీఐఈఓ, కళాశాల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రాక్టికల్ పరీక్షలకు అవసరమైన సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవస్వామి, అధ్యాపకులు సదానందం, రాజ రమణారావు, నాగేశ్వర్, చంద్రశేఖర్, సరిత, సలరుద్దీన్, ప్రవీణ్ రెడ్డి, బాలభాస్కర్, మురళి, శేషశయన తదితరులు పాల్గొన్నారు.